VISALAANDHRA Phone 6376

ఉదయం

** Regd. No. H. 203

విశాలాంధ్ర

సంపుటి 16, సంచిక 365] విజయవాడ 30—3—1967 గురువారం [6 పేజీలు 12 పై.

Public relations Head, D.P.

విశాలాంధ్ర చందా వివరాలు

దిన పత్రిక 12 పైసలు; ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజెంటు ద్వారా		పోస్టు ద్వారా
నెలకు	రు. 3-75	...	రు 4-25
3 నెలలకు	రు. 11-25	...	రు 12-75
6 నెలలకు	రు. 22-00	...	రు 25-50
సంవత్సరానికి	రు. 44-00	...	రు. 51-00

నూతన సంవత్సర ప్రారంభమున

మీ అతిథులను

చల్లని గోల్డ్ స్పాట్

తో సత్కరించండి

వివరములకు: ఫోన్ నెం. 4134 లో సంప్రదించండి.

Navin

జనరల్ ఎన్నికలలో పెద్దయెత్తున పి. ఎల్. 480 నిధుల వాడకం

వెంటనే దర్యాప్తు జరపాలని కాంగ్రెసు సభ్యులతోసహా లోక్‌సభలో అనేకమంది డిమాండ్

రాష్ట్రప్రభుత్వ విధానాలపై తీవ్ర విమర్శలు

నేడు 3 వ నాడు బడ్జెట్‌పై జరిగిన చర్చలో

హైదరాబాద్, మార్చి 21

మధ్యనిషేధం, తలఱివు ఎరిపా నాయంత్రాంగం, ప్రభుత్వ సాధారణ పరిపాలన వైన నేటి శాసనసభలో తాత్కాలిక బడ్జెట్‌పై జరిగిన శివ నాటి చర్చలో ప్రభుత్వం తీవ్ర విమర్శలకు గురయి వి. విమర్శించిన వారిలో ప్రతిపక్షనేతలోబాటు ట్రెజరీ బెంచీల సభ్యులు కూడా వున్నారు.

మార్క్సిస్టుపార్టీనేత నాయకులు శ్రీ నాగిరెడ్డి ప్రభుత్వ విధానాలను మొత్తంగా విమర్శించారు.

మధ్యేమార్గం, మిశ్రమ ఆర్థికవ్యవస్థ పేరుతో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు మట్టి బుర్రతత్వంలో వున్నవనీ, ఇవి సోషలిస్టు పంథాయో, లేక పెట్టుబడిదారీ వ్యవస్థయో అర్థంకాదని ట్రెజరీ బెంచీలనుంచి శ్రీ ఎ. వాసుదేవరావు విమర్శించారు.

రాష్ట్ర రెవెన్యూ కేంద్రంనుంచి తీసుకున్న అప్పులను, వడ్డీలను సరిపోతుందని శ్రీ నాగిరెడ్డి అన్నారు.

ఋణాలు తీసుకునేందుకు తాను వ్యతిరేకంకాదనీ, అయితే వాటిని వినియోగిస్తున్న విధానం సరైనది కాదన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి చెల్లింవ వలసిన రుణం రు. 302 కోట్లనీ, ఈ రుణాలను వాయిదా పరిగిన అనంతరం పొందిన ఫలితాలను తాను తెలుసుకోగోరుతున్నానన్నారు. రాష్ట్రంనుండి వివరీతమైన వడ్డీని కేంద్రం వసూలుచేస్తూందనీ, ఈ వివరీత రుణాలు రాష్ట్రానికి దివాలా తీసేందుకు దారితీస్తాయనీ, ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు సలహా ఇవ్వమని ఈ అఖిల పక్షాలలో ప్రతిపక్షాలను కోరినందువల్ల ఉపయోగమేమీ లేదన్నారు. 20 సంవత్సరాల కాంగ్రెసుపరిపాలన తమపరి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ గందరగోళంలో పడిందనీ, దానిని మెరుగుపరచేందుకు ప్రాథమిక విధానాలలోనే మొత్తంగా మార్పు రావాలన్నారు.

చతుర్థ పంచవర్ష ప్రణాళికలో మిగుంద నియంత్రణకుగాను 229 కోట్లు కేటాయింవ బడిందనీ, మిగుంద నియంత్రణ వల్ల ఏరీతం తన ఆర్థిక వ్యవస్థలో మార్పు తేలేదన్నారు.

జనాభా పెరుగుదల ఆకర్షణగమే ఆర్థిక సమస్యల పరిష్కారానికి ఏకైక మార్గమును, బ్రిటిష్ ప్రభుత్వ చానలను అప్పటి కాంగ్రెస్ ప్రముఖులు దాదాబాయి నౌరోజీ, ఆర్. సి. దత్తులవంటివారు ఎలా తిరస్కరించారో ఇప్పటి కాంగ్రెసువారు గుర్తు తెచ్చుకోవాలన్నారు.

వ్యవసాయరంగంలో పరిశోధన ఎంతగా నిమిత్తం ఖర్చుపెడుతున్న ఆధిక మొత్తాలను అయన ఏపరిస్తూ, ఇంపులో 10 శాతం నైతులను ఉపకరించడం తాము ధాపిస్తున్నానన్నారు. ఈ విషయమై ఎకీకరణ జరిపేందుకు శాసనసభ్యులతో ఒక ఆసక్తికర కమిటీని నియమించాలన్నారు.

వ్యవసాయ విశ్వవిద్యాలయాలు ఉరిశ్రమల సంస్థలలో ఆర్డర్ ఎప్తులు కొరవడ్డంపు అయిన ఏపరిశీంచాయి. ప్రజలఅవసరాలకు తగినట్లు ఆర్థిక

(మిగతా 6 వ పేజీలో)

కేంద్ర నేర పరిశోధకశాఖ దర్యాప్తు జరుపుతుందని హోంమంత్రి శ్రీ చావన్ జవాబు

న్యూఢిల్లీ, మార్చి 21

నాల్గవ సార్వత్రిక ఎన్నికలలో అమెరికా పి. ఎల్. 480 నిధులు పెద్దయెత్తున వినియోగించడంపై నేడు లోక్‌సభలో కమ్యూనిస్టు పక్షి ఉపనాయకులు ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ, తదితరులు కేంద్ర హోం మంత్రిపై ప్రశ్నల వర్షం కురిపించారు

ఏ ఏ విదేశాలనిధులు ఎన్నికలలో వినియోగించ బడినవో దర్యాప్తు జరపాలని కేంద్రనేర పరిశోధక శాఖకు ఆదేశాలు పంప బడినవని హోం మంత్రి శ్రీ చావన్ సమాధాన మిచ్చారు.

మునుపేంలో జరిగిన నాలుగవ సాధారణ ఎన్నికల్లో విదేశాల డబ్బు విపరీతంగా ఖర్చు అయినట్లు వచ్చిన ఆరోపణలపై దర్యాప్తు జరపనలసిందిగా ప్రభుత్వం కేంద్ర గూఢచారి శాఖను ఆదేశించింది అని హోంమంత్రి శ్రీ చావన్ ఈరోజు లోక్‌సభలో కమ్యూనిస్టుఎక ఉపనాయకుడు శ్రీ హిరేన్ ముఖర్జీకి సమాధాన మిచ్చారు.

అమెరికాకు చెందిన పి. యల్. 480 నిధుల గురించి కూడా దర్యాప్తు జరుగుతుంది అని మంత్రి చెప్పారు.

అమెరికా రాయబార కార్యాలయం ద్వారా ఈ నిధుల వ్యయంగురించి పలువురు సభ్యులు మంత్రి మిద ప్రశ్నల వర్షం కురిపించారు. ఒక ప్రత్యేక రాజకీయపార్టీకి ఆ నిధులు పనిచేసినట్లు ప్రతిపక్షాలవారు కొందరు స్పష్టంగ ఆరోపిస్తున్నారని అయన వారి మీద విరుచుకు బడ్డారు.

ఈ దేశంలో అమెరికన్ సామ్రాజ్య వాదాన్ని వ్యతిరేకించే కోసమే యీ నిధులు వినియోగించబడుతున్నవి అని ఒక సభ్యుడు అన్నారు. దీనికి కాంగ్రెసును గెలిపించే కోసమే ఈ డబ్బును వెచ్చించారన్నారు.

ఇలా ఒక వ్యక్తిని నిందించడం రాజకీయ సభ్యతకు తగిన పనికాదు. ఇతరులమీద కాంగ్రెస్‌పార్టీకూడా అలాంటి ఆరోపణలే చేయగలదు అని శ్రీ చావన్ అన్నారు.

1966 సెప్టెంబరు మాసాంతంవరకు అమెరికా రాయబార కార్యాలయంద్వారా పి. ఎల్. 480 నిధులలోనుంచి ఖర్చుచేసిన రు. 41 కోట్ల 54 వేలను గురించి దర్యాప్తు జరుపుతారా అని ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ ప్రశ్నించారు.

పి. ఎల్. 480 నిధులు ఎలా ఉపయోగించబడినవో హోమ్ శాఖకు తెలియదనీ ఆర్థికశాఖ ఆ విషయం పరిశీలించవలసి వుంటుందనీ, ఇటీవల ఎన్నికలలో ఏవీ విదేశాల ధనం వినియోగంలోకి వచ్చిందో దర్యాప్తు జరపాలని కేంద్ర నేరపరిశోధక శాఖను ఆదేశించామనిహోమ్ మంత్రి సమాధాన మిచ్చారు.

ఈ దేశంలో అమెరికన్ సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించే కోసమే యీ నిధులు వినియోగించబడుతున్నవి అని ఒక సభ్యుడు

అమలు జరగని కార్మిక చట్టాలు

బడ్జెట్ చర్చలో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై శ్రీ తీగెల నిశిత విమర్శ

[విశాలాంధ్ర విలేకరి]

హైదరాబాద్, మార్చి 29

జమీందారుకూ, కాంగ్రెస్‌లకు నష్టపరిహారం క్రింద చేసిన కేటాయింపులను ప్రస్తావించి రాష్ట్ర బడ్జెట్ కాంగ్రెసుయేతర్ల గద్దెలకుపోతే వంచించాపుంది అని బడ్జెట్‌పై శాసనసభలో జరిగిన చర్చలో నిన్న పాల్గొన్న కమ్యూనిస్టు నాయకుడు శ్రీ తీగెలనర్సయ్యగారు విమర్శించారు.

ఈ ప్రభుత్వం ధనవంతులకూ జమీందారులకూ అనుకూలమైన విధానాలను అనుసరిస్తూవుంది. సోవియట్ తరహా సమాజం నిర్మించే ప్రయత్నమని చెప్పేది వట్టి బూటకం అని తీయన అన్నారు.

హామీ నెరవేర్చడం అలవాటులేదని యివ్వలసిన డబ్బు లేదని చావించడం యీ ప్రభుత్వ విధాన నిర్ధారణకి స్పష్టమైన తార్కాణం. ఇది పోషరిస్తుబడ్జెట్ కాదు అని ఆయన అన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ అలసత్వాన్ని ఎరిచి ఆయన ప్రస్తావించారు.

కాసాలు చేయడానికి ఎంతో కాలం పట్టుకుంది. తీరా అవి చేతకు రూపు ధరించడానికి పరికొంత కాలం ఎదురుచూడాలి. ఇంత అయితే, తీరా వచ్చినదానికి వాటిని అమలుపరచడానికి ఆవశ్యకమైన యంత్రాంగమే వుండదు. ఉదాహరణకు కార్మికులకుగాక యజమానులకు మాత్రమే వినియోగించేరూ మిగిలి పోతున్నా అని ఆయన అన్నారు.

ఆజంజాహీ మిల్స్‌లో రిప్రెజెంటేషన్

వరంగల్‌లోవున్న ఆజంజాహీ మిల్స్‌లో 1964 లో 34 లక్షల లాభం వచ్చింది. మొదటి సంవత్సరం 22 లక్షల నష్టం వచ్చిందన్నారు. ఆ సాయంతో కార్మికుల్ని రిట్రెంచ్ చేయడం చూస్తున్నాం. ఇంత అన్యాయాన్ని లేబర్ డిపార్ట్‌మెంటు ఈ



ప్రశ్నలడిగినా కాదు అని ఆయన అన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ అలసత్వాన్ని ఎరిచి ఆయన ప్రస్తావించారు.

కాసాలు చేయడానికి ఎంతో కాలం పట్టుకుంది. తీరా అవి చేతకు రూపు ధరించడానికి పరికొంత కాలం ఎదురుచూడాలి. ఇంత అయితే, తీరా వచ్చినదానికి వాటిని అమలుపరచడానికి ఆవశ్యకమైన యంత్రాంగమే వుండదు. ఉదాహరణకు కార్మికులకుగాక యజమానులకు మాత్రమే వినియోగించేరూ మిగిలి పోతున్నా అని ఆయన అన్నారు.

గత ఏడాది బెంగాల్‌లో వర్షాభావంవల్ల దెబ్బతిన్న భూములకు కౌలు రద్దు

వామపక్ష ప్రభుత్వ నిర్ణయం

కలకత్తా, మార్చి 21

పశ్చిమ బెంగాల్‌లో గత సంవత్సరం వర్షాభావంవల్ల దెబ్బతిన్న ప్రాంతాలలో కౌలును రద్దు చేసే, కౌలుదారులకు సహాయ పడాలని వామపక్ష ప్రభుత్వం నిర్ణయించింది.

రెవెన్యూ మంత్రి శ్రీ హరికృష్ణకోనార్ ఈ విషయాన్ని నేడిక్కడ ప్రకటించారు.

ఏ ఏ ప్రాంతాలలో వర్షాభావంవల్ల పంటలు దెబ్బతిన్నాయో వెంటనే కలిసి కేంద్రానికి తెలియచేయవలసిందిగా తన కార్యదర్శులకు ఆదేశాలు ఎక్కడ ఎంత పంట నష్టం జరిగిందో అంచనా వేయడానికి ఎకరానికి ఎంత కౌలు రద్దు చేయాలో నిర్ణయించడానికి ఒక ప్రత్యేక ఏర్పాటు చేయవలసిందిగా కూడా ఆయన ఆదేశించారు.

ఆయన ప్రకటించిన వివరాలు ఇలా వున్నాయి.

పంట నష్టం 50 శాతం వుంటే కౌలు రద్దు చేయడం జరుగుతుంది. 50 శాతం నుంచి 75 శాతం వరకు పంట నష్టం జరిగితే కౌలులో సగం రద్దు చేయడం జరుగుతుంది. 75 శాతంకంటే ఎక్కువ పంట నష్టం జరిగితే కౌలు పూర్తిగా రద్దు చేయడం జరుగుతుంది.

(మిగతా 6 వ పేజీలో)

విశ్వవిద్యాలయ సంస్థలలో విద్యార్థిప్రాతినిధ్యం

హైదరాబాద్, మార్చి 21

సెనేట్, కౌన్సిల్ వంటి విశ్వవిద్యాలయ సంస్థలలో విద్యార్థులకు ప్రాతినిధ్యం యివ్వవలసినా ఆనే అంశంపై ఉస్మానియా విశ్వవిద్యాలయ సెనేట్ సమావేశంలో 80 నిమిషాలపాటు వాడి వేడిగా చర్చ జరిగింది. చర్చ పూర్తి కానేలేదు

ఉస్మానియా విశ్వవిద్యాలయ అనుబంధ గాంధీ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. యస్. సుబ్బారావు పై విషయంపై అనధికార తీర్మానం ప్రవేశపెట్టారు.

కలకత్తాలో రెండు పక్షాలమధ్య సంఘర్షణ

పోలీసు కాల్పులు; సైన్యం తరలింపు

కలకత్తా, మార్చి 21

సెంట్రల్ కలకత్తాలో కాలేజ్ వీధి, హారిసన్ రోడ్ కూడలి సమీపంలో గుమిగూడిన కొంతమందిని చెదరగొట్టడానికి నేడు పోలీసులు లాఠీఛార్జిచేసి, బాష్పగోళాలు ప్రయోగించారు.

రెండుఎక్షాలకు చెందిన ప్రజల సంఘర్షణ పరిణామంగా యీలాఠీఛార్జి జరిగింది. ట్రిబ్యూనుపై తీసిన కొంతమందికి, స్థానికులకు మధ్య యీ సంఘర్షణ జరిగింది. బాగ్‌మారిలో ఈ నెల 27 వ తారీఖు జరిగిన సమూహదహనాల నిరసనగా కొంతమంది సెంట్రల్ కలకత్తాలోని బరాబజార్ నుంచి ఉత్తర కలకత్తాలోని బాగ్‌మారికి సర్వజెండాలతో ఊరేగింపు జరిపారు.

మధ్యాహ్నానికి పరిస్థితి మరింత విషమించింది. అనేక ప్రయోగాలు జరిపినప్పటికీ, ట్రబ్బుకులకు నిప్పుంటించారు. తమ వాహనాలపై రాళ్ళదాడులు జరిపారు. వివరాలు యింకా అందలేదు.

పరిస్థితి విషమించడంతో, సెంట్రల్, ఉత్తర కలకత్తాలో శాంతి భద్రతలు నెలకొల్పడానికి సైన్యాన్ని రప్పించారు.

కనీసం 150 మంది చేనేత కార్మికులు నిరాహారదీక్ష పాల్గొంటున్నారు.

కాశ్మీర్‌లో అమెరికా గూఢచారి శాఖ కార్యకలాపాల ఉధృతి

ఎన్నికలలో పాక్ ఏజెంట్లకు అపారంగా నిధులు; దర్యాప్తుకు రాష్ట్రపతి ప్రభుత్వం సంకల్పం

శ్రీనగర్, మార్చి 21

కాశ్మీర్ రాష్ట్రంలో అమెరికా గూఢచారి శాఖ కొనసాగిస్తున్న కార్యకలాపాలపట్ల రాష్ట్రప్రభుత్వం తీవ్రమైన నిరసన తెలిపింది. రాష్ట్రంలో గత జనరల్ ఎన్నికలలో వినియోగించిన విదేశీ విధులపై దర్యాప్తు జరపడానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించనున్నట్లు తెలియవస్తున్నది.

అమెరికా రాయబార కార్యాలయంలోని ద్వితీయ కార్యకర్త కాశ్మీర్ రాష్ట్రంలో కొనసాగిస్తున్న కార్యకలాపాల పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం తెలిపింది. ఇరవికి అమెరికా గూఢచారిశాఖ కార్యకలాపాలతో సంబంధం వున్నవ్వరని ఇటీవల అమెరికా పత్రికలు బయట పెట్టాయి. ఇతను నాగపూమిం- కాశ్మీర్ సమస్యల పై ప్రత్యేకంగా కృషి చేస్తున్న అమెరికన్ గూఢచారి శాఖ ప్రతినిధి అని అభిజ్ఞవర్గాల వాదు ధానిస్తున్నారు.

జనరల్ ఎన్నికల తరుణంలో ఇతను రెండుసార్లు కాశ్మీర్‌లో పర్యటించి, ఒక ప్రతిపక్ష పార్టీతోనూ, కాశ్మీర్ వారతదేశం నుండి విడిపోవాలని కోరేవారితోనూ నిరంతరాయంగా సంబంధాలు ఏర్పరచుకొన్నట్లు రాష్ట్ర ప్రభుత్వ వర్గాలవాదు చెప్పుతున్నారు.

ఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయాధికారి ఒకరు కాశ్మీర్‌లో ఇంత 15 రోజుల్లో ఎన్నికలు జరుగుతాయనగా హుటాహుటిని శ్రీనగర్‌కు వచ్చాడు. కొంతమంది ప్రతిపక్ష అభ్యర్థులకు ఎన్నికల ప్రచారానికి నిధులు అందజేసే నిమిత్తం ఇతడు తిరిగి రెండవ పర్యాయం ఎన్నికల సమయంలో శ్రీనగర్ వచ్చినని ఈ వర్గాలవాదు చెపుతున్నారు.

ఈ అధికారి పర్యటన అంతరార్థాన్ని గురించి కేంద్ర ప్రభుత్వ గూఢచారిశాఖ ప్రాథమిక దర్యాప్తు జరిపింది. నిధులు అత్యవసరమైన పాక్ ఏజెంట్లకు పుష్కలంగా నిధులు అందజేసేందుకే ఇతడు శ్రీనగర్ వచ్చినట్లు ఈ దర్యాప్తులో వెల్లడైంది. భారతదేశంలో ఉన్న తన ఏజంట్లను భారత ద్రవ్య మారకంలో నిధులు సమకూర్చడానికి పాకిస్తాన్‌కు కష్టం కావడంతో ఈ అమెరికా ప్రతినిధి భారత దేశంలోని అమెరికా పి. ఎల్. 480 నిధులనుండి డాలర్లు మొత్తాలను పాక్ తరపున పాక్ ఏజెంట్లకు అందజేసే నిమిత్తమే ఇక్కడకు వచ్చాడని వెల్లడయింది.

కాశ్మీర్‌లో ఈ అమెరికా గూఢచారి శాఖ ప్రతినిధి కార్యకలాపాలను గురించి ఎన్నికలకు పూర్వమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చుర్య తీసుకోవాలని సిపార్సు చేసింది. విశ్వవిద్యాలయాల్లోను, సెక్రటేరియట్ పారిశాలోను తమకాంగ్రెస్ కాంగ్రెసుయేతర్ల, సంయుక్త సోషలిస్టు, ప్రకాశోపరి ఎంకీతీల నాయకులు గవర్నరు ప్రసంగంపై జరిగిన చర్చలో పాల్గొని ప్రభుత్వ విధానాలపై తీవ్ర విమర్శలు కురిపించారు.

ప్రణాళికలో తీవ్ర సంక్షోభనికిచిహ్నమే రాష్ట్రబడ్జెట్

శాసనమండలిలో బడ్జెట్‌పై చర్చలో పాల్గొంటూ కమ్యూనిస్టు సభ్యులు శ్రీ వై. వి. కృష్ణారావు విమర్శ

[విశాలాంధ్ర విలేకరి]

హైదరాబాద్, మార్చి 28

రాష్ట్ర శాసనమండలిలో నేడు బడ్జెట్‌పై రెండవ రోజు సాధారణ చర్చ జరిగింది. ఈచర్చలో కమ్యూనిస్టు సభ్యులు శ్రీ వై. వి. కృష్ణారావు పాల్గొంటూ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన తాత్కాలిక బడ్జెట్ మన ప్రణాళిక ఎదుర్కొంటున్న తీవ్ర సంక్షోభానికి పుట్టగా పుంటని విమర్శించారు.

రాష్ట్రంలోని వైద్యవ్యవసు గురించి, ప్రణాళిక ఆచరణలుగుతున్న తీరును గురించి, కమ్యూనిస్టుపార్టీ చేసిన హెచ్చరిక అక్షరాలా నిజమైంది. మన ప్రణాళిక తీవ్రమైన సంక్షోభంలో పడిపోయింది. వయ్యున్నలోని తుపాకి పనకున్న రోగాలన్నీ ఒక్కసారే మిపుకుకున్నట్లే మన ప్రణాళికలోని వైఫల్యాలన్నీ, దుష్పరిణామాలన్నీ ఈనాడు (నవంబరి పిక్కటిల్లాయంలో కానవస్తున్నవి.

విదేశీ సహాయంమీద మితిమీరి ఆధార పడ్డాం. దేశంలో వనరులు సమకూర్చుకోవానికి అవలంబించిన ఎత్తుగడ. లోటు బడ్జెట్ విధానం, కాదూన్య ప్రజాసీకంపై సుంకాలు రోజే వరోక్షపన్నులు, మార్కెట్‌పై ఎట్టి కంట్రోలులేకుండా స్వేచ్ఛావ్యాపారాన్ని వదలటము, గుప్తధనం, పెయ్యార్థికాలకు కార్యకలాపాలు, రూపాయి కొనుపవిలువ తగ్గింపు, వీటన్నిటి ఫలితాలు ధరలు, ప్రణాళిక లేనిస్థితి నివర్తనంలా వున్నవని శ్రీ కృష్ణారావు వీరో, న్నాడు.

ఈనాడు ఏర్పడిన సంక్షోభ పరిస్థితులకు పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే అని ఆయన అన్నారు. ఈ సంక్షోభం 1961 మార్చిలోనే అంటే 1966 మార్చినుంచి 1967 మార్చిలోపు ధరలు 20 శాతం పెరిగాయంటే ఇదే ప్రతిబింబిస్తుంది. ప్రణాళిక వ్యయం పెరిగి సామాన్యుల కేవల స్థాయి ఎలా దిగజారి పోయిందనేది ఆంధ్రాన వ్యక్తం చేస్తున్నాం. వీటితోపాటుగా ప్రభుత్వ ఏజెన్సీ చేసిన ఘోరాలున్నాయి. ఇంత జరుగుతున్నా లేబర్ డిపార్ట్‌మెంటు ఈ

(మిగతా 6 వ పేజీలో)

కేంద్ర ఇంగ్లీషు సంస్థ సమూలంలో తెలుగు భాషాసంస్థ నెలకొల్పాలని అభివృద్ధి కమిటీ సిఫారసు

హైదరాబాదు, మార్చి 29

కేంద్ర ఇంగ్లీషు నంస్థ పద్ధతిలో తెలుగు భాషాభివృద్ధికి ఒక సంస్థ నెలకొల్పాలని ఆంధ్రప్రభుత్వం నెలకొల్పిన తాత్కాలిక తెలుగుభాషాభివృద్ధి కమిటీ సిఫారసుచేసింది.

రిటైర్డు డిప్టీ సబ్‌కలెక్టరు శ్రీ జె. వి యల్. గిన్స్ నాయకత్వం క్రింద ఆ కమిటీ ఏర్పరుపబడింది. ఆ కమిటీ తన నివేదికను నేడే ముఖ్యమంత్రికి అందజేసింది.

ఆ సంస్థ పట్టబద్ర ప్రాతిపదికపై స్వయం పాలిత సంస్థగా వుండాలనీ దానికి ఒక విద్వాంసుల సోష్ఠి ఏర్పరచాలనీ, రాష్ట్రంలోని నాలుగు విశ్వవిద్యాలయాల పైన్ ఫాన్సర్లు ఉన్నత సాంకేతికవిద్యాభివృద్ధికోసం ప్రభుత్వ విద్యాశాఖ కార్యదర్శి, న్యాయశాఖ తెలుగు శిక్షణా సంఘంలోని ఒక సభ్యుడు ప్రభుత్వం నామినేట్ చేసిన ముగురు సభ్యులు అంతా సభ్యులుగా వుండాలనీ బోర్డు ఛైర్మన్ వంటి నిర్వాహకుడుగాను, విద్యాసెక్రెటరీగాను వ్యవహరించాలని సూచించారు.

ఆ సంస్థలో పరిశోధన, శిక్షణ, ప్రచురణ సంబంధించిన మూడు శాఖలు వుంటాయి.

ఆధునిక తెలుగు భాషయొక్క, ఆధునిక తెలుగు సాహిత్యంపైన ఆ సంస్థ ఎక్కువ పరిశోధన జరిపి, అవి యిందుకు అవసరమైన పద్ధతులకు మార్గాలు సూచించాలని సిపార్సు చేసింది. విశ్వవిద్యాలయాల్లోను, సెక్రటేరియట్ పారిశాలోను తమకాంగ్రెస్ కాంగ్రెసుయేతర్ల, సంయుక్త సోషలిస్టు, ప్రకాశోపరి ఎంకీతీల నాయకులు గవర్నరు ప్రసంగంపై జరిగిన చర్చలో పాల్గొని ప్రభుత్వ విధానాలపై తీవ్ర విమర్శలు కురిపించారు.

వాసుదేవ్‌నాయక్ ఆంధ్ర శాసనసభ డిప్యూటీ స్పీకరుగా ఎన్నిక

హైదరాబాద్, మార్చి 20

కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ వాసుదేవ్‌కృష్ణాజీ నాయక్ ఈరోజు తిరిగి ఆంధ్ర శాసనసభ డిప్యూటీ స్పీకరుగా ఎన్నికైనారు.

ఆయనకు 158 ఓట్లు, ఆయనతో పోటీ చేసిన ప్రతిపక్ష అభ్యర్థి, రిపబ్లిక్ గ్రూపు నాయకురాలు శ్రీమతి జె. కళ్యాణీదాయికి 72 ఓట్లు వచ్చాయి.

వి.సి.సి. బ్యాంక్ ఉద్యోగులకు డా॥ గౌడ్ అభినందనలు

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, మార్చి 29

ఆంధ్ర ప్రదేశ్ బ్యాంకు ఎంప్లాయీస్ సమాఖ్య అధ్యక్షులు డాక్టర్ రాజబహదూర్‌గౌడ్ నేడు విజయవాడ కో-ఆపరేటివ్ బ్యాంకు ఉద్యోగులకు అభినందనలు తెలియజేశారు

శ్రీ గౌడ్ పత్రికలకు విడుదల చేసిన ప్రకటన ఈ క్రింది విధంగా వున్నది:

"గత 48 రోజులుగా కొనసాగిన, విజయవాడ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఉద్యోగుల సమ్మె, గత పది రోజులుగా విజయవాడలోను, గత 5 రోజులుగా హైదరాబాద్‌లోను బ్యాంక్ ఎంప్లాయీస్ నాయకులు చేసిన నిరాహారదీక్ష, 196, ఏప్రిల్ 7 వ తేదీనాటికి ఉద్యోగుల సమస్యలను సామరస్య పూర్వకంగా పరిష్కరిస్తామన్న ప్రభుత్వ వాగ్దానంపై విరమింప బడ్డాయి."

ఉమ్మడి పోరాటాన్ని నిర్వహించినందుకు వి.సి.సి. బ్యాంక్ ఉద్యోగులను నేను అభినందనలు తెలుపుతున్నాను. వి. సి. సి. బ్యాంక్ ఉద్యోగుల న్యాయమైన పోరాటం విజయం పొందాలని ఆకాంక్షిస్తున్న వారందరికి నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను."

వివాదాస్పదమైన సమస్యలు సామరస్య పూర్వకంగా పరిష్కరింపబడినాయనే ప్రతిపత్తిపై విరమింపబడిన ఈ సమ్మె విజయవాడ కో-ఆపరేటివ్ బ్యాంకులో పొడ్రభుత్వ సంబంధాలు ప్రారంభంకావడానికి, ఆవాంఛనీయ వైషమ్యాలన్నింటిని అంతం చేయటానికి దిన్నాం అవుతుందన్నారు.

బ్యాంక్ ఎంప్లాయీస్ ఫెడరేషన్, కో-ఆపరేటివ్ ఎంప్లాయీస్ అసోసియేషన్, యూనియన్ల వైఖరిని వాంచేసే షేక్ అబ్దుల్లా, మిస్టర్ అబ్దుల్ జేగ్‌లతో ఈ అమెరికా రాయబార గత సంవత్సరం జరిపిన సుదీర్ఘ మంతనాల అనంతరం ఈ వ్యవహారంపై కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ సాదిక్ కేంద్ర ప్రభుత్వానికి తీవ్ర నిరసన తెలిపారు.

(ఐ. పి. ఎ.)

కాకినాడ, రాజమండ్రి బియ్యం పరిస్థితిపై మంత్రి ఆందోళన

హైదరాబాద్, మార్చి 30

తూర్పుగోదావరిజిల్లాలోని కాకినాడ, రాజమండ్రి పట్టణాలలోని బియ్యం పరిస్థితిపై రాష్ట్ర పౌర సరఫరాలమంత్రి శ్రీ వి.బి. రాజు ఆందోళనను వ్యక్త పరిచారు. ప్రభుత్వం పరిస్థితిని సరిదిద్దుతున్నదనీ, ఇంత వరకు ఎట్టి గడ్డు పరిస్థితి వున్నట్లు దృష్టికి రాలేదన్నారు.

కమ్యూనిస్టు సభ్యులు శ్రీ చిట్టూరి ప్రభాకర చౌదరి ప్రతిపాదించిన సావధాన తీర్మానంపై రాష్ట్ర శాసనసభలో మంత్రి వివరంగా ప్రకటన చేశారు. తూర్పు గోదావరిజిల్లాలోని ఆ రెండు పట్టణాలలోను బియ్యం కొరత ఏర్పడిన వక్షంలో ఇతర ప్రాంతాలలోని నిల్వలను ఆక్కడకు పంపుతామన్నారు.

రాజమండ్రిలో బియ్యం కొరత ఏర్పడిన వలితంగా ఆక్కుర్ల బియ్యం ధర కేజీకి 1.20 కి పెరిగిన విషయాన్ని శ్రీ ప్రభాకర చౌదరి ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చారు. నిల్వలను ప్రభుత్వం వేకరించి రేషన్ దుకాణాల ద్వారా అమ్మించాలని కోరారు.

ఆహారపంటలలభృష్టాత్మూరుగోదావరి విశాఖపట్నం శ్రీకాకుళం జిల్లాల, బ్లాక్ (జోన్)లో వున్నదనీ, ఈ జిల్లాలో ఆహార ధాన్యాల వ్యేచ్ఛా రవాణా వున్నవ్వన్నది.

ప్రభుత్వ ఆంచనాల ప్రకారం తూర్పు గోదావరి జిల్లాలో మొదటి పంట ద్వారా 8.54 లక్షల టన్నులు, రెండవ పంట ద్వారా 92 వేల టన్నులు ఉత్పత్తి అవుతుందని, దీని ప్రకారం 1.2 లక్షల టన్నుల ధాన్యం అధికంగా వుంటుందనీ, వాటిని విశాఖ ఏజన్సీ జిల్లాలోని కొరత ప్రాంతాలకు తరలించవచ్చని మంత్రి చెప్పారు.

ఈ జిల్లాలో నెలకు 12 వేల టన్నుల ధాన్యంమాత్రమే నేకరింపబడుతున్నదన్నారు.

కొరత ప్రాంతాలకో విద్యార్థులు ట్యూషన్ ఫీజు రద్దు

వీహోర్ విద్యామంత్రి వెల్లడి

పాట్నా, మార్చి 28

బీహోర్‌లో కరువు ప్రాంతాలలోని విద్యార్థుల ట్యూషన్ ఫీజును రద్దు చేసే సమస్యను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని, రాష్ట్ర శాసనసభలో, విద్యామంత్రి కర్పూరీ ఠాకూర్ నేడు చెప్పారు.

ఈ విషయమై త్వరలో ఒక నిర్ణయం చేయనున్నామని ఆయన అన్నారు.

ఆ వ్యవహారి ప్రశ్నకు ఆయన సమాధానం చెబుతూ రాష్ట్రంలో నీటి ప్రాంతమూ కరువుపీడనగానైన ప్రాంతంగా ప్రకటించలేదని అన్నారు కొన్ని ప్రాంతాలు కొరత ప్రాంతాలుగా ప్రకటించామని అన్నారు.

స్వేచ్ఛావ్యాపార సూత్రాన్ని ఒరిస్సా ప్రభుత్వం పాటిస్తుందట

రాష్ట్ర శాసనసభలో ముఖ్యమంత్రి ప్రకటన

భువనేశ్వర్, మార్చి 28

ఒరిస్సాలో ఏర్పడిక స్వతంత్ర - జన కాంగ్రెసు మిశ్రమ ప్రభుత్వం చానసన్నద్ధాణం, భూక ఎత్తాలపై పరిమితుల, ధరల పెరుగుదల నిరోధించండి మూలసన్నద్ధాలపై తన ైఖరిని స్పష్టంచేయాలని రాష్ట్రశాసన సభలో ప్రతిపక్షనేత కాంగ్రెసుశాసన్నద్ధ, నంయుక్త సోషలిస్టు, ప్రకాశోపరి ఎంకీతీల నాయకులు గవర్నరు ప్రసంగంపై జరిగిన చర్చలో పాల్గొని ప్రభుత్వ విధానాలపై తీవ్ర విమర్శలు కురిపించారు.

ఒరిస్సాలో ధాన్యం, బియ్యం ధరలను అదుపులో పెట్టడానికి తమ ప్రభుత్వం ఎలాంటివర్యాలను తలపెట్టిందీదని స్వేచ్ఛా వ్యాపార సూత్రాన్ని తప్ప ప్రభుత్వం పాటిస్తుందని ముఖ్యమంత్రి, శ్రీ బిజూ పట్నాయక్ చానసనసభలో కమ్యూనిస్టు నభ్యుడు శ్రీ జి. వ్రతే అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ తెలిపారు.

కోరత ప్రాంతాలకో విద్యార్థులు ట్యూషన్ ఫ

విశాలాంధ్ర

మాట నిలకడలేని ప్రధాన మంత్రి

లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ ఎన్నిక గురించి ప్రధాని ఇందిరా గాంధి ప్రతిపక్షాలతో చేసుకున్న ఒప్పందాన్ని కాంగ్రెసు పార్టీ ఉల్లంఘించింది. ఆసమ్మతిగా ఎన్నికను బహిష్కరించి, లోక్‌సభనుండి ప్రతిపక్షాలన్నీ నిష్క్రమించాక కాంగ్రెసు అభ్యర్థినే డిప్యూటీ స్పీకర్‌గా ముద్ర వేయించుకున్నది.

ఆనలీ సంప్రదింపులు ప్రధాని ఇందిరాగాంధీప్రారంభించింది.అది కారపార్టీఅభ్యర్థి లోక్‌సభ స్పీకర్ అయినప్పుడు, డిప్యూటీస్పీకర్‌ప్రతిపక్షాల అభ్యర్థిగా వుండటం సముచితంగా వుంటుందనీ, ఇలా భారత పార్లమెంటరీ ప్రజా స్వామ్యం స్వయంగా సత్సంప్రదాయాలను రూపొందించు కోవాలనీ తీయని కబుర్లు చెప్పిందామె. ప్రతిపక్షాలన్నీ కలసి ఒకేఅభ్యర్థిని సూచించాలని కూడ ఆమె కోరింది.

కాని తీరా ఆచరణలో ప్రధాని తన మాటపై నిలబడలేదు ప్రతిపక్షాల తరపున ఒకే నామినేషన్ గాక రెండు నామినేషన్లు దాఖలయ్యాయనీ, సకాలంలో ప్రతిపక్షాలన్నీ ఏకాభిప్రాయాన్ని తెలుపలేకపోయాయనీ కుంటి సాకులను చెప్పి శ్రీమతి ఇందిరాగాంధి తన నమ్మక ద్రోహాన్ని కప్పిపుచ్చుకోవాలని తాపత్రయ పడింది.

ఎన్నిక రోజుకు ముందుగానే ప్రతిపక్షాలన్నిటి తరపున ఒకే ప్రతిపాదన వుంటుందని ప్రధానమంత్రికి తెలియజేశారు. ఎన్నిక రోజున తమతో చేసుకున్న ఒప్పందానికి కాంగ్రెసు పార్టీ కట్టుబడి వుంటుందో లేదో తెలుసుకోవలసిందిగా ప్రతిపక్ష నాయకులు ప్రధాన మంత్రిని నిగ్గదీసి ప్రశ్నించారు. ఇండిపెండెంటు సభ్యులు ఫ్రాంక్ ఆంథోనీ ఎన్నికను కనీసం వాయిదావేయాలని విజ్ఞప్తి చేశారు కాని వేటినీ ఖాతరు చేయకుండా కాంగ్రెసుపార్టీ తన మూర్ఖపుపట్టును నెరవేర్చుకుంది.

ప్రతిపక్షాలు ఏకగ్రీవంగా అభ్యర్థిని సూచించడంలో కొంత ఆలస్యమైన మాట వాస్తవమే. ఎక్కువ పక్షాలు శ్రీకుంటే పేరు సూచించగా మార్క్సిస్టు, రివల్యూషనరీ సోషలిస్టు పార్టీలు శ్రీ ప్రదీప్ కుమార్ చౌదరీ పేరు సూచించాయి. రెండు నామినేషన్లు వేయడం కూడ జరిగింది. కాసి ఎన్నిక రోజుకు ముందుగానే మైనారిటీ వర్గం వారు తమ ప్రతిపాదనను వదులుకునేందుకు అంగీకరించారు ప్రతిపక్షాలన్నీ ఏకగ్రీవంగా కుంటే అభ్యర్థిత్వాన్ని బలిపశువుస్తున్న యన్న సంగతిని ప్రధాన మంత్రికి తెలియజేశారు

కాని తుదలోగా కాంగ్రెసుపార్టీలోని ఒకవర్గం, రెండు నామినేషన్లు వచ్చాయనే సాకుతో, తమ పార్టీ అభ్యర్థినే డిప్యూటీ స్పీకరు చేయాలని పట్టుపట్టారని తెలుస్తూంది. అందుచేతనే ప్రతిపక్షాల ప్రశ్నకు సమాధానంగా ప్రధాని నోరు మెదపలేదు, ఎన్నికను వాయిదావేయాలనే ఆంథోని సూచనను కాంగ్రెసుపార్టీ నిరాకరించడంలోకూడ యిదే పట్టుదల ద్యోతకమవుతుంది.

డిప్యూటీ స్పీకర్ పదవికి ప్రత్యేక ప్రాముఖ్యత లేనిమాట నిజమే అతే ఈ రభస అంతటిలో నూ ప్రధాని ఇందిరాగాంధికిమాటనిలకడలేదని ఎంజుపయిని ప్రజా స్వామ్య సంప్రదాయాలను పాటించాలని పెద్ద కబుర్లు చెప్పే కాంగ్రెసు నాయకమ్మన్యులకు వాటి యెడల ఈషణ్మాత్రం గౌరవంలేదని స్పష్టమయింది.

రాజ్యసభలో రాష్ట్రపతి ఉపన్యాసంపై చర్చకు సమాధానమిస్తూ ప్రధాని ఇందిరాగాంధి "ఆహారం వగైరా ఆర్థికసమస్యలపై ప్రతిపక్షాలతో సంప్రదింపులకు సంసిద్ధమనీ, వాటి పరిష్కారానికి జాతీయసమైక్యతను సాధించాలనీ" చెప్పుకుంది. కాని ఆమె తీయని కబుర్లకు ఎలాంటి విలువలేదని కొలదిరోజుల్లోనే ఆమే ఆచరణలో డిప్యూటీస్పీకర్ ఎన్నిక సందర్భంలో నిరూపించింది

ఎన్నికలముందు ప్రజలకిచ్చిన వాగ్దానాలను భగ్నం చేయడం గత ఇరవై సంవత్సరాల కాంగ్రెసు హయాంలో మామూలే. ప్రతిపక్షాలతో చేసుకునే ఒప్పందాలకు కొన్ని రోజులైనా కాంగ్రెసుపార్టీ కట్టుబడి వుండదని సరికొత్తగా శ్రీమతి ఇందిరమ్మ తేటతెల్లం చేసింది తమపార్టీ ప్రయోజనాల దృష్టితోనూ, సంకుచిత ధోరణితోనూ వ్యవహరించే కాంగ్రెసు నాయకమ్మన్యులకు విశాలమైన భారతదేశ ప్రజాసంకల్పాలను కాపాడగల తాహతులేదని మరొకసారి రుజువయింది

1959 లో దరఖాస్తుకు నేటికి మోక్షం!

('విశాలాంధ్ర' విశేషకరి)

విజయవాడ, మార్చి 27

రాష్ట్రవిద్యాశాఖ పని నిర్వహణ తీరు. తెన్నులెట్టివంటివక్కడగాపున్నామో కర్ణకుటిల్లు నట్లుచుజూపుటేర్పడునటకినేడిక్షరతెలిసింది.

పార్వతిగంధాల గ్రంథులకోసం ఏలూరు సర్. సి. ఆర్. రెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ ద్వారా 1959 లో ఒక విద్యార్థి డి. ఏ ఐ. కి దరఖాస్తుపెట్టగా, ఆ దరఖాస్తు కాలుకాకడబ్బు మంజూరయి ఈ రోజుకి (27.3.67) గాని ఆ వ్యక్తికి చేరలేదు.

ఇప్పుడావ్యక్తి విజయవాడలోని ఒక దినపత్రిక కార్యాలయంలో పనిచేస్తున్నాడు.

1959-60 సంవత్సరంలో అంటే ఆయన బి. ఎ. రెండవ సంవత్సరం చదువుకుండగా తాను పేదవాడినని, అందువల్ల పార్వతిగ్రంథాలు కొనుక్కోవటంకోసం ఏమైనా ఆర్థిక సాయం చేయమని డి. పి. ఐ. కి దరఖాస్తుపెట్టుకొన్నాడు. 1961 మార్చిలో ఆయన విద్యాభ్యాసం ముగిసింది.

చదువు పూనేసి కళాశాల వదలిన అవసంవత్సరాల తర్వాత యిప్పుడు కళాశాల ప్రిన్సిపాల్ ఆ డబ్బు పనియార్డర్‌ద్వారా పంపించారు.

మనియార్డర్ ఫారంలో కళాశాల అధికారులు ఏమి వ్రాశారో వ్రక్కనఉన్న భాగాస్టాంప్‌లో చూడవచ్చు. (నం.)

మనియార్డర్ ఫారంపై ఇంగ్లీషులో వ్రాసిన మాటల సారాంశం యిది,

"1959-60 సంవత్సరానికి మీరు పార్వతిగ్రంథాల గ్రాంటు కోసంపెట్టుకున్న దరఖాస్తు కాలాకూ డబ్బును డి. పి. ఐ. 1964 జనవరి 28 వ తేదీన మంజూరుచేశాడు.

మంజూరయిన మొత్తం	రు. 50.00
మని ఆర్డర్ ఫీజు క్రింద మినహాయింపు	00.75
మీరు పంపుకున్నది మొత్తం	రు. 49.25

కళాశాల అధికారులు మనియార్డర్ ఫారంపై వ్రాసిన దానినిబట్టి 1959 లో పెట్టిన దరఖాస్తు 1964 లో గాని మంజూరు కాలేదు. తీరా మంజూరయినాక మూడు సంవత్సరాలకి గాని పైకం ధరఖాస్తుదారుకు అందలేదు.

1951-60 లో రెండవ సంవత్సరం బి. ఏ. చదువుతున్న విద్యార్థిని, అదె క్లాసు 1967 ఎరకు చదవమనేదే విద్యార్థి అభిప్రాయమూ లేక ఆరేండ్లు ఇంట్లో కూర్చుని యిప్పుడు తిరిగి బి. ఏ. చదవమని వారి ఉద్దేశమా?





మాజీ అహార మంత్రుల అనుభవం : ప్రస్తుత అహార మంత్రివర్యుని అవస్థ. — (నేషనల్ హెరాల్డు సౌజన్యంతో)

అబద్ధం ఎవరిది?

తాను ఎన్నడూ ఎక్కడా చెప్పని విషయాలను, మాటలను చెప్పినట్లుగా కమ్యూనిస్టు నాయకులు తమ పత్రికా గోష్ఠులలో ఉపహరించు తున్నారని తమ పత్రిక విశాలాంధ్రలో వ్రాస్తున్నారని మార్క్సిస్టుపార్టీ నాయకులు తమపత్రిక జనశక్తి 28-3-67 వ తేదీ సంచికలో ఫిర్యాదు చేస్తున్నారు, ఇవన్నీ భూత కల్పనలని తాము ఆటువంటిఅభిప్రాయాలను ఎన్నడూ వెల్లడించలేదని అంటున్నారు. కమ్యూనిస్టునాయకులు హిమాలయమంత అబద్ధాలు చెబుతున్నట్లు ఆధారాలు వేస్తున్నారు.

ఇదంతా చేసికి తాము బక్యతకోసం తహతహలాడుతూ ఉన్నట్లు నిరూపించుకోవాలని నేపు మార్క్సిస్టు నాయకులు తాపత్రయపడుతున్నారు. మంచిదే. కాని ఆసలు కమ్యూనిస్టుపార్టీని కమ్యూనిస్టు పార్టీనానే తాము గుర్తిందలేమనీ, రివిజనిస్టుపార్టీ అని మాత్రమే పిలుస్తామనీ, కేరళను పునరావృతం చేస్తామనీ, వాము అనేక సందర్భాలలో అనేక సార్లు వ్యాయాలు చెప్పారు.వారి పత్రికలోవ్రాశారు. ఇవి వారి జనశక్తి పత్రికనుండే తీసి "చరిత్ర విధించిన తీర్పు" పేరుతో ఫిబ్రవరి 27, 28 మార్చి 1, 2, 3 తేదీలలో విశాలాంధ్ర ప్రకటించింది, వాటినే భారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ రాజేశ్వర రావు ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మార్చి 22 వ తేదీ పత్రికా గోష్ఠిలో పదిపి వినిపించారు.

శ్రీ రాజేశ్వరరావుగారు చదివి వినిపించిన 1.3.67 వ తేదీ విశాలాంధ్ర "చరిత్రవిధించిన తీర్పు" 3 వ భాగంలో అంశాలు ఈ దిగువ పునర్ముద్రిస్తున్నాం.

చరిత్ర విధించిన తీర్పు

(3)

"కేరళలో 1956 లో మిమ్మల్ని చిత్తు చేశాం. ఇప్పుడు 1965 ఆంధ్రలో, బెంగాల్లో దేశమంతటా మిమ్మల్ని చిత్తు చేస్తాం. మాను పూపాలు లేకుండా నిర్మూలిస్తాం. ఆసలు మీకు కమ్యూనిస్టు పార్టీ అని పిలుపుకునే హక్కు లేదు. మేము మిమ్మల్ని అలా గుర్తించం. ఏలవరి. మేమే నిజమైన, నికార్సయిన కమ్యూనిస్టులం. ఆసలు ఎన్నికల అనంతరం మీరుండరు... మీ కసలు బలం లేదు. ఎన్నికల తరువాత ఒకే ఒక కమ్యూనిస్టు పార్టీ మిగులుతుంది. అది మేము, మా కమ్యూనిస్టు పార్టీ..." ఇదీ మార్క్సిస్టు నాయకులు ఎన్నికల ముందు గత సంవత్సర మంతా పాడిన పాట; చేసిన హూంకరింపులు; ప్రదర్శించిన ఆహంభావం; అవలంబించిన ఎన్నికల వ్యూహం; వేసిన ఎత్తుగడలున్నూ..

ఎన్నికలైనాయి. చరిత్ర తీర్పుచెప్పింది. ఆ తీర్పు ఏమిటో మీకు-మాకు అందరికీ తెలుసు. ఎన్నికల ఫలితాలే పార్టీ బలానికి కొలబద్దగా ఎంచవలసిన మార్క్సిస్టులకూ ఇప్పుడు తెలుసు. మార్క్సిస్టులు కలలు గన్నట్లు కమ్యూనిస్టు పార్టీ తుడిచిపెట్టుకొని పోలేదు. అది కొద్ది స్థానాలు మాత్రమే గెలవచ్చు. లోక్‌సభలో ముందున్నది కమ్యూనిస్టు పార్టీ; దేశ వ్యాపకంగా విస్తరించి ఉన్నది కమ్యూనిస్టు పార్టీ; ఆ తదుపరి మార్క్సిస్టు పార్టీ; ఆ విషయంలో రెండవ స్థానంలో ఉన్నది మార్క్సిస్టు పార్టీ. చరిత్ర యిచ్చిన... కాదు... విధించిన ఈ తీర్పును అంగీకరించడానికి మార్క్సిస్టు నాయకులు యిప్పుడైనా సిద్ధంగా ఉన్నారా?... ఇక చదవండి:

శ్రీ రాజేశ్వరరావుగారు చదివి వినిపించిన "చరిత్ర విధించిన తీర్పు (3)" లో విశాలాంధ్ర వ్యాఖ్యాత ప్రాసిన పై ఉపోద్ఘాత భాగాల దిగువనే మార్క్సిస్టు నాయకులు చెప్పిన మాటలు ఈవిధంగా ఉదహరించబడి ఉన్నాయి,

"రివిజనిస్టులను కమ్యూనిస్టులని మేము గుర్తించము, కాంగ్రెసును, ఎన్నికలలో వ్యతిరేకిస్తామంటున్నారు. గనుక నరే కానివ్వమంటున్నాం. కమ్యూనిస్టు ఉద్యమ బలం మాకే ఉంటుంది, కమ్యూనిస్టు సిద్ధాంతానికి ఏర్పడిన శక్తి అది, సోషలిజం వాంఛించేవారికి ప్రతిబింబం. అందువల్ల నిజమైన కమ్యూనిస్టుపార్టీనే ప్రజలు ఎన్నుకుంటారు, మేము నిజమైన కమ్యూనిస్టులం. పార్టీ పోరాటసమితి భారములం..."

మార్క్సిస్టుపార్టీ కార్యదర్శి
శ్రీ మోటూరి హనుమంతరావు
నవంబరు 30 విజయవాడ పత్రికాగోష్ఠిలో
జనశక్తి 1-12-1966

శ్రీ మోటూరి హనుమంతరావుగారు ఈ పై మాటలు చెప్పలేదని అంటారా? జనశక్తి 1-12-1966 వ తేదీ సంచికలో ప్రచురించ లేదంటారా; కావలసినవారు ఎవరైనా 1-12-1966 వ తేదీ 'జనశక్తి' పత్రిక 4 వ పేజీ 8 వ కాలం రెండవ పేరా మరొక్కసారి చూడండి.

అంతేకాదు కేరళలో కమ్యూనిస్టులకు పట్టినగతే ఆంధ్రలో పడుతుందని సూచించే ఈ దిగువ అంశాలు తాము చెప్పలేదనీ, తమ పత్రికలో ప్రకటించలేదనీ మార్క్సిస్టులు చెప్పగలరా?

"1965 కేరళ ఎన్నికలలో మేము ఈ ప్రాతిపదికనే సూచిస్తే రివిజనిస్టులు నిరాకరించారు. వరితం జగన్నాటకం. మాపార్టీ వ్రధాన రాజకీయశక్తిగా యూడికాగా రివిజనిస్టుపార్టీవారుదాడాపు తుడిచిపెట్టుకొనిపోయారు...మాపార్టీ బలమెంతో రివిజనిస్టుపార్టీ బలమేంతో దీనివలన తేలింది.

శ్రీ నండూరి ప్రసాదరావు
"ఎవరివి గొంతెమ్మ కోర్కెలు" అన్ని వ్యాసంలో
జనశక్తి 8-12-1966

పశ్చిమ బెంగాల్లోకూడా కేరళను పునరావృతం చేయగలమని, చేస్తామని మార్క్సిస్టు నాయకులు ఏవిధంగా పగటికలలు కన్నారో, సోమనాథలహరీ డిపాజిట్ గల్లంతు చేయించగలమన్న దుర్భ్రమ, దురాశ వారిని ఎల్లా పీడించిందో వారి మాటలలోనే అదిగువనే వుంది.

"అయితే రివిజనిస్టులు దీనితో గుణపాఠం నేర్చుకుంటారా: నందేహమే పశ్చిమబెంగాల్లో నైతం 1965 కేరళలో లాగ ధరావతులు కోల్పోనేనే తప్ప. వారికి క్షోభమం కలక్కపోతే అది వారితప్పే, సునం వారికెలా తోచ్చుకగలం? శ్రీ సోమనాథ లహరీకి ధరావతు కూడా ప్రజలు దక్కనివ్వరన్న ఆశ మాకుంది. ప్రజల చైతన్యంవల్లు మాకు విశ్వాసం ఉంది..."

బెంగాల్ మార్క్సిస్టుపార్టీ కార్యదర్శి
శ్రీ ప్రమోదదాస్‌గుప్తా
నవంబరు 27 వ తేదీ కలకత్తా
బహిరంగసభలో చేసిన ప్రసంగం
జనశక్తి 11-12-66 పేజీ 8

"రాజకీయంగా వరనమైపోయిన ఈ రివిజనిస్టులకు ప్రజలే కేరళలో చెప్పినట్లు అన్నిచోట్లా గుణపాఠం చెప్పనున్నారనే విశ్వాసం నాకుంది.

శ్రీ మోటూరి హనుమంతరావు
విజయవాడ బహిరంగసభ ప్రసంగం
జనశక్తి 17—2—67.

మాజీ కమ్యూనిస్టు మరీచీచుడు...చీడపురుగులను త్రోసిపుచ్చినట్లు వారిని త్రోసివుచ్చండి అని కమ్యూనిస్టులను చీడపురుగులుగా, నీచులుగా, విలువకట్టిన, చరిత్రలో శిలాక్షరాలతో లిఖించదగిన శ్రీ మోటూరి హనుమంతరావుగారి ఈ క్రింది మాటలు గూడా అందులోనే ఉన్నాయి

"ఈ ఎన్నికలలో రివిజనిస్టులు అతినగ్నంగా హీనంగా కాంగ్రెసుకు తైనాతీలుగా బయటపడ్డారు....వీళ్ళచేయినేరమూ, రప్పుడు పనిలేదు. ఈ కమ్యూనిస్టు ఉద్యమ పట్రోహులు చేయని అపరాధమంటూలేదు....ప్రమాణంలో మూడికమ్యూనిస్టు మరీ నీచుడు అన్న వాక్కు నిజమని అనికితాలంలోనే ... రివిజనిస్టుల నిజాయితీ తున్నాడు, రివిజనిస్టుల సిద్ధాంతం, రాజకీయం, పాలకవర్గాన్ని వల్లకీలో మోసేదికాగా, వారి ఎన్నికల ఎత్తుగడ యిందుకు భిన్నమైనదని కాదని ఇప్పుడు రుజువుచేస్తున్నారు. ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీకి కిందుపులవలే కోర్చుతూతా రివిజనిస్టులు సృష్టించే అబద్ధాలను నమ్మకండి. చీడపురుగులను త్రోసిపుచ్చినట్లు వారిని త్రోసిపుచ్చండి..."

శ్రీ మోటూరి హనుమంతరావు
స్వరస్వతీ సంపాదకీయం
జనశక్తి 21—2—1967

"ప్రజల అండదండలతో డాంగేయుల్ని, ప్రభుత్వాన్ని దెబ్బకొట్ట గల్గుతాము".

—ఇంకావల్లి మృతపీతులసభలో
శ్రీ బసవ పున్నయ్య
జనశక్తి 14—5—66

"కాంగ్రెస్ అనుకూల ఎత్తుగడలలో ఈ ఎన్నికలలో రివిజనిస్టులు తమ రాజకీయ మరణశాసనాన్ని తామే లిఖించు కుంటున్నారు."

—శ్రీ మాకినేని బసవపున్నయ్య
యు. ఎన్. ఐ. పిలేకరికిచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూ
జనశక్తి 15—2—67

"రివిజనిస్టులు ఈ ఎన్నికలలో హూంకరాభవం చెందుతారు... మా బలం బాగా పెంచుకోగలమనే మా విశ్వాసం... ఓట్లు యిచ్చేది ప్రజలు, తెచ్చేది కేవలం గదా? ఈ దృష్ట్యా మా విజయం ఎట్ల మాకు అత్యంత విశ్వాసం ఉంది. అవిభక్త పార్టీకి వారసులం మేమే. ఆ విషయం చేసు చెప్పడం మాత్రమే కాదు... ఇక మేమే కమ్యూనిస్టు పార్టీ అని చెప్తున్న విషయానికి ప్రత్యక్షనిదర్శనం కావాలనుకున్న వారికి ఎన్నికలు ఒక రుజువుగా పనికివస్తాయి. ఈ విషయం కేరళలో రుజువైంది... ఆంధ్రలో కూడా అదే పరిస్థితి అనడానికి నిన్నటి రాజేశ్వరరావు ప్రకటన తన్నా వేరే సాక్ష్యం అవసరం లేదు."

— ఆదే ఇంటర్వ్యూలో.

మనుషేతి కంఠరవానికి అద్దం అక్కర లేకున్న సామెతగా కమ్యూనిస్టు పార్టీని ఈ ఎన్నికలలో తుడిచిపెట్టాలని, కాదు నిజమైన, ఏకైక కమ్యూనిస్టు పార్టీగా నిరూపించుకోవాలని మార్క్సిస్టు నాయకులకు తన్న పగటి కలలకు ఇంతకంటే తిరుగులేని కార్యక్రమాలు అవసరంలేదు.

1—3—1967 'విశాలాంధ్ర' పత్రికలో "చరిత్ర విధించిన తీర్పు" (3) లో ఉపోద్ఘాత భాగాలలో 'విశాలాంధ్ర' వ్యాఖ్యాత సంగ్రహంగా ఉటంకించిన అంశాలలో ఆవగింజంతైనా అబద్ధం కాని, అతిశయోక్తి కాని ఉన్నటైమో పాఠకులే గుర్తించగలరు. మార్చి 1 వ తేదీ నుండి ఇంతవరకు "చరిత్రవిధించినతీర్పు"లోని అంశాలు యిదార్థాలు కావని ఆసలేని మార్క్సిస్టు నాయకులు, జనశక్తి పత్రిక వారు యిప్పుడి ఏర్పాదు ఎందుకు లేవ దీస్తున్నారు?

రాజేశ్వరరావుగారు చదివి వినిపించిన వాటినన్నింటినీ విశాలాంధ్ర విలేఖరికి నభా గోష్ఠికి హాజరైన విలేకరులు తమ రిపోర్టులలో ఎల్లా

అమెరికా బాంబు దాడులు విరమిస్తే త్వరలోశాంతిచర్చలు

వియత్నాం సమస్యపై ఉథాంట్ పునరుద్ఘాటన
శాంతి సంప్రదింపులకు నూతన పథకం

ఐ. రా. స, మార్చి 28

ఉత్తర వియత్నాంపై అమెరికా బాంబుదాడులను నిలిపిన కొద్దివారాలలోనే వియత్నాం శాంతిసంభాషణలు ప్రారంభంకాగల వనితాను విశ్వసిస్తున్నాననిఐరాన ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నేడిక్కడ ఒక పత్రికా సమావేశంలో పునరుద్ఘాటించారు.

వియత్నాం శాంతి సాధనకు ఉథాంట్ ప్రతిపాదించిన నూతన పథకాన్ని తాను ఆమోదిస్తున్నట్లు అమెరికా నేడు ప్రకటించింది.

ఈ ప్రతిపాదన గురించి ఐ. రా. స. ప్రధానకార్యదర్శి ఉథాంట్ ప్రకటించిన కొద్ది వివిషాలకు దానిని తాను ఆమోది స్తున్నట్లు ఆమెరికా ప్రకటించింది.

స్వాతంత్ర పోరాట విరమణ-ప్రాథమిక సంభాషణలు - జెనీవా సభను తిరిగి ప్రారంభించవచ్చునన్నవి ఉథాంట్ ప్రతిపాదనలో అంశాలు.

ఈ ప్రతిపాదనను లాంఛన ప్రాయంగా ఆయన ఈనెల 14 వ తేదీన వియత్నాం సంఘర్షణతో సంబంధం గల పక్షాలకు సమర్పించారు. ఆటుపిమ్మట ఈనెల 18 వ తేదీన ఆమెరికా ప్రతినిధివర్గం దానికి సమాధాన మిస్తూ ఎలాంటి ముందుషరతులూ లేకుండా హనోయ్‌తో చర్చలకు తాము పీ సమయంలో నైనా సిద్ధమేనంటూ ప్రకటించింది.

జెనీవా మహాసభ పునఃప్రారంభానికి ప్రోవతిపే విధంగా ప్రాథమిక సంభాషణలు ఆమెరికా ఉత్తర వియత్నాంమధ్యగానీ లేదా ఆభయదేశాలు జెనీవా మహాసభ సహాధ్యక్ష దేశాలైన బ్రిటన్ సోవియట్ మధ్యగానీ లేదా ఆదేశాలుకూడాఐరాసా ప్రధాన కార్యదర్శి ఉథాంట్ కమిషన్ సభ్య దేశాలైన భారత్, పోలెండు, కెనడా దేశాల మధ్యగానీలేదా, ఈమొత్తం 7 దేశాల మధ్యగాని జరగాలని ఉథాంట్ తన ప్రతిపాదనలోనూచించారు

అమెరికా షరతు

అయితే ఈ కార్యక్రమను మంతటిశోనూ దక్షిణ వియత్నాంకు పూర్తిగా తనిన ప్రాతినిధ్యంపుండాలని అమెరికా తనసమాధానంలో పేర్కొన్నది.

"మా మిత్ర (ఉపగహ) దేశాల అభిప్రాయాలనూ, ప్రయోజనాలనూ పూర్తిగా దృష్టిలోకి తీసుకోవాలి" అని అమెరికా పేర్కొన్నది.

ఈ "మిత్ర" దేశాల పేర్లను అమెరికా నిర్దిష్టంగా చెప్పకపోయినప్పటికి వాటిలో ఆస్ట్రేలియా, దక్షిణకొరియాలు వున్నాయని భావించవచ్చునన్నది.

ఉథాంట్ ప్రతిపాదించిన నూతన పథకం విషయంలో వచ్చిన సమాధానాలను వేటినీ ఆయన వెల్లడించలేదు, దీనికి సంబంధించిన తాజాబులను ప్రకటించే బాధ్యత వాటికేనని ఆయన అన్నారు.

ఉథాంట్ పత్రికాగోష్ఠి

వియత్నాం సంఘర్షణతో సంబంధం గల పక్షాలతో తాను ఈ నెల 14 వ తేదీన లిఖిత పూర్వకంగా సమర్పించిన ప్రతిపాదనలో సార్వత్రిక పోరాట విరమణ అనంతరం ప్రాథమిక సంభాషణలు ప్రారంభం కావాలనీ, జెనీవా మహాసభను తిరిగి ఐరాసానీ ప్రతిపాదించానని ఐరాస ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నేడిక్కడ ఒక పత్రికా గోష్ఠిలో వివరించారు.

ఈ ప్రతిపాదనకు ఈ కొన్ని పక్షాలనుండి సమాధానాలు అందాయనీ, బకేపీటిని తాను వెల్లడించరానిరహస్యాంశాలుగాభావిస్తున్నానని చెప్పారు.

ఉత్తర వియత్నాంపై అమెరికా బాంబు దాడులు నిలిపితే కొద్దివారాల్లోనే శాంతి సంభాషణలు ప్రారంభం కాగలవన్న నమ్మకాన్ని ఆయన పునరుద్ఘాటించారు.

వియత్నాం యుద్ధంతో సంబంధంవున్న పక్షాలకు తాను సమర్పించిన ప్రతిపాదనల అనుబంధాన్ని ఆయన వదివి వినిపించారు. "ప్రయోజనకరమైనసంప్రదింపులుప్రారంభం కావాలని,తనసంఘర్షణలోనినకలుపక్షాలైనికార్యకలాపాలన్నింటినీ ఆ పడం ఆత్యావశ్యకమని ఐరాస ప్రధాన కార్యదర్శి భావిస్తున్నాడు, అంతకు ముందుపు ప్రధాన కార్యదర్శి ప్రతిపాదించిన త్రిసూత్రపథకం సకల పక్షాలకు సమ్మతం కానందున, సంఘర్షణతో సంబంధం వున్న పేరాలన్నీ సార్వత్రిక పోరాట విరమణ జరపడం వల్లవమైన సంభాషణల ప్రారంభానికి ఏకైకమార్గం అని ఆయన భావిస్తున్నాడు." అని దీనిలో వుంది

తాత్రికా గోష్ఠిలో ఉథాంట్ ప్రధానంగా వియత్నాం సమస్యను ప్రస్తావించారు. వియత్నాంయుద్ధంకర్కశాత్మనమితినిశితిసాధన్వ్యచుంచా ఉక్కిరి బిక్కిరి చేస్తుందని, చివరకు ఉప్రిష్టత సమరింపుచూ, దేశాలన్నింటి మిద్ధ సహకారానికి తీవ్రమైయత్నం కల్పించ గలమని తాను భావిస్తున్నానని ఉథాంట్ చెప్పారు.

ఈ యుద్ధ విస్తరణ యిలాగే కొనసాగితే అది ప్రపంచ అవమానకరదాడి విస్తరించ గలదనీ, ప్రపంచం ఆసంఘర్షణలో ప్రమేయం లేని రాష్ట్రాలు సైతం ఈ యుద్ధంలో తప్పులుకగలవని ఆయన అన్నాడు.

తాను ఈ నూతన ప్రతిపాదనలు చేసినప్పటికి ఈ యుద్ధం ఇంకా కొనసాగి, అసాధారణ రక్తపాతం జరుగుతుందని తాను భావిస్తున్నానని ఆయన చెప్పాడు.

ఉత్తర వియత్నాంపై అమెరికా బాంబు దాడులు నిలిపితే కొద్దివారాల్లోనే శాంతి సంభాషణలు ప్రారంభం కాగలవన్న నమ్మకాన్ని ఆయన పునరుద్ఘాటించాడు.

వియత్నాం యుద్ధంతో సంబంధంవున్న పక్షాలకు తాను సమర్పించిన ప్రతిపాదనల అనుబంధాన్ని ఆయన వదివి వినిపించారు. "ప్రయోజనకరమైనసంప్రదింపులుప్రారంభం కావాలని,తనసంఘర్షణలోనినకలుపక్షాలైనికార్యకలాపాలన్నింటినీ ఆ పడం ఆత్యావశ్యకమని ఐరాస ప్రధాన కార్యదర్శి భావిస్తున్నాడు, అంతకు ముందుపు ప్రధాన కార్యదర్శి ప్రతిపాదించిన త్రిసూత్రపథకం సకల పక్షాలకు సమ్మతం కానందున, సంఘర్షణతో సంబంధం వున్న పేరాలన్నీ సార్వత్రిక పోరాట విరమణ జరపడం వల్లవమైన సంభాషణల ప్రారంభానికి ఏకైకమార్గం అని ఆయన భావిస్తున్నాడు." అని దీనిలో వుంది

తాత్రికా గోష్ఠిలో ఉథాంట్ ప్రధానంగా వియత్నాం సమస్యను ప్రస్తావించారు. వియత్నాంయుద్ధంకర్కశాత్మనమితినిశితిసాధన్వ్యచుంచా ఉక్కిరి బిక్కిరి చేస్తుందని, చివరకు ఉప్రిష్టత సమరింపుచూ, దేశాలన్నింటి మిద్ధ సహకారానికి తీవ్రమైయత్నం కల్పించ గలమని తాను భావిస్తున్నానని ఉథాంట్ చెప్పారు.

ఈ యుద్ధ విస్తరణ యిలాగే కొనసాగితే అది ప్రపంచ అవమానకరదాడి విస్తరించ గలదనీ, ప్రపంచం ఆసంఘర్షణలో ప్రమేయం లేని రాష్ట్రాలు సైతం ఈ యుద్ధంలో తప్పులుకగలవని ఆయన అన్నాడు.

తాను ఈ నూతన ప్రతిపాదనలు చేసినప్పటికి ఈ యుద్ధం ఇంకా కొనసాగి, అసాధారణ రక్తపాతం జరుగుతుందని తాను భావిస్తున్నానని ఆయన చెప్పాడు.

బండచాకిరిచేసే 'యంత్రమానవుడు' బ్రిటన్‌లో ఆమ్మకం

లండన్, మార్చి 27

పరిశ్రమలకు సంబంధించిన ఐరుపు పనులనూ, స్వయంచాలన వద్ధతిమీద చేసే ఒక "రోబట్" (యంత్రమూన వుపు)ను యీ వారం బ్రిటన్‌లో ఆమ్మకానికి పెట్టారు.

దీని ఖరీదు 6 వేల పౌండ్లు. జుర్ర పుమోగించనవసరం లేకుండా వదే పనే చేయవలసి వచ్చేలాంటి పనులను యూరోబోట్ నిర్వహిస్తుంది.

మార్కెట్‌లో వియరలైన స్టాకు లోనుంచి మొదటి రోబట్ యీరోజే అమ్మకమైంది.

"ప్రాణం వున్న కార్మికుల్లాగా యీ రోబట్ విషయంలో ట్రేడ్ యూనియన్‌ల బెదరలేదు, నమ్మి చేయదు. కాఫీ, టిఫిన్‌ల కోసం విరామం అన్నా ఆడగదు. మీరు స్విచ్చి తీసేవేదాకా పనిచేస్తూనే వుంటుంది. "దీనిని ఫ్యాక్టరీలో ఒకచోటినుంచి మరో చోటికి తేలిగ్గా తరలించవచ్చు." అని దీనిని తయారు చేసిన హాకర్ సిడ్లీ కంపెనీ ఆమ్మకం ఏజంటు దీని గుణగణాల గురించి వ్రచారం చేస్తున్నారు.

జరీపీ ఏకైక లక్ష్యంతో తిరిగి జెనీవా మహాసభ జరపాలన్న ఉద్దేశ్యంతోనే ఈ ప్రాథమికసంభాషణలు ఉండాలని తాము విశ్వసిస్తున్నట్లు ఆయన చెప్పారు.

జెనీవా మహాసభ తిరిగి ఎక్కడ ఎప్పుడు జరగాలన్న విషయాన్ని ఆ సమావేశంలో చర్చల వివరాలను, ఆ సమావేశంలో ప్రాతినిధ్యం పహించవలసిన దేశాల సంఖ్యను ఒక ఒప్పందానికి రావడానికి ఈ ప్రాథమిక సంభాషణలో ఉద్దేశించినవి.

ఆయితే ఈ ప్రాథమిక సంభాషణలలో పాల్గొనే పక్షాలు పరిష్కార మార్గానికి ఆపరోధం కారాదని ప్రధాన కార్యదర్శి భావిస్తున్నానని ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

తాను ప్రతిపాదించిన సార్వత్రిక పోరాట విరమణ పథకం సమర్థవంతంగా పరిశీలించి ప్రతిపాదించినదిగా తాను భావించడం లేదనీ దీనికి స్వల్ప మార్పులుచేసే అవకాశం నైతం లేకపోలేదనీ ఉథాంట్ అన్నారు.

పార్వత్రిక పోరాట విరమణ పథకం బృహత్ప్రతకమనీ, వియత్నాంలో గెరిల్లాలపై దక్షిణ వియత్నాం గానీ లేదా ఆమెరికా గానీ ఎలాంటి నైనిక చర్యలు జర

ఎన్నికలలో ప్రధాని పర్యటనకు ప్రభుత్వ విమాన దుర్వినియోగం

రాజ్యసభలో ప్రశ్నల పరంపర

న్యూఢిల్లీ, మార్చి 28

ఎన్నికల ప్రచార సమయంలో ప్రధానికి భారత వైమానిక శాఖకు చెందిన ఒక విమానాన్ని కేటాయించడంద్వారా ప్రభుత్వం, కాంగ్రెసేతర రాజకీయ పార్టీలపట్ల పక్షపాత ధోరణిని ప్రదర్శించుకుంటున్నదని కమ్యూనిస్టు సభ్యులు యస్. యన్. పి. సభ్యులు రాజ్యసభలో ప్రభుత్వాన్ని నేడు దుయ్యబట్టారు.

రక్షణమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ జవాబు చెబుతూ ఇది ప్రభుత్వ అధినేతగా ఒక్క ప్రధానికి మాత్రమే "ప్రత్యేక సౌకర్యం" అని అన్నారు.

వర్షాకాల సమావేశంలో ప్రధాని రక్షణ, ఆమె ప్రభుత్వ కార్యకలాపాలను చూసుకోవలసిరావడం మొదలైనవాటి దృష్ట్యా ఇది అవసరమని స్వరణ్‌సింగ్ అన్నారు. "పక్షపాత ధోరణి"నే ఆరోపణను ఆయన ఖండించారు. వివిధరాష్ట్రాలలో నేడున్న కాలపు పరిస్థితులు వాస్తవానికి ఎన్నికల నిష్పక్షపాతానికి విరుద్ధంగా ఉన్నాయని స్వరణ్‌సింగ్ అన్నారు.

అంతకుముందు ఎ. డి. మణి అడిగిన ప్రశ్నకు స్వరణ్‌సింగ్ ఇలా జవాబు చెప్పారు.

ఎన్నికల కాలంలో ప్రధాని భారత వైమానికశాఖ విమానాన్ని 18 సార్లు ఉపయోగించారు. మొత్తం దూరం 22,674 మైళ్ళు. ప్రధానినుండి ఆమె పార్టీనుండి విమాన ప్రయాణం ఖర్చులక్రింద రు 28,034. రాబడితము. దానికి విడిగా పంపాము. ప్రధాని భద్రతకంతు చెల్లించారు. వాణిజ్య విమానదార్లీలు లేనియ ప్రయాణకేంద్రాల మధ్య తగ్గ విమాన ప్రయాణం జరిగినపుడు, వాణిజ్య విమానదార్లీలు వేరాం. లేనిపోనీ విషయాలలో చూసిన పిదంగా విధించాము.

కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేశ్ గుప్తా 22,764 మైళ్ళకు బదులు 28,000 చార్జీ చేయడం టూర్స్ టేబులుగా ఉన్నదని అన్నారు:

ఇతర పార్టీలకు కూడా ఇదే వసతిని ఎందుకు కల్పించడంలేదని గుప్తా, పంజాబ్ గార్నర్డిగారు.

ప్రధానికి చెందిన పార్టీకిగాని, ప్రతిపక్ష పార్టీలకుగాని యీ వసతి ఉండదని రక్షణ మంత్రి జవాబిచ్చారు.

ప్రభుత్వం పనిమీద వెళ్లినా, వ్యక్తిగత మైన పనిమీద వెళ్లినా ప్రభుత్వాధినేతగా ఆమెకు రక్షణ కల్పించడం ప్రభుత్వం విధి. ఇది మొదటి సార్వత్రిక ఎన్నికల నాటినుండి జరుగుతున్న పనే - అని రక్షణమంత్రి అన్నారు.

మరో ప్రశ్నకు జవాబిస్తూ, బ్రిటన్, అమెరికాలలో ఈ విషయంలో అవలంబించే పైఖరిని తెలుసుకొంటామని రక్షణ మంత్రి చెప్పారు.

ప్రపంచంలో ఎక్కడా ఇలాంటి ఆచారం లేదని ఎస్. ఎస్. పి. సభ్యుడు ని మురహరి అన్నారు. ఒకానొక పార్టీకి చెందిన ప్రధాని, ప్రభుత్వ విమానాన్ని నామమాత్రపు చేర్లకు ఎన్నికలలో ఉపయోగించుకుంటూ ఉండడం ఇంకా న్యాయమంగా ఎన్నికలు ఎలా జరుగుతాయని శ్రీ మురహరి ప్రశ్నించారు.

ఎన్నికల కాలంలో కూడా ప్రధాని ప్రధానిగానే వ్యవహరించాలి గనుక ఇలా చేయవలసి వచ్చిందని రక్షణ మంత్రి అన్నారు. ఇది పక్షపాత పైఖరి కానన్నారు. ఎన్నికలను ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉప యోగించారనడం నిజంకాదని ప్రయాణం చార్జీలు సవ్యంగానే చేశామని రక్షణమంత్రి సమర్థించుకొన్నారు.

ప్రధాని ఎన్నికలకోసం ప్రభుత్వానికి సంబంధంలేదనీ కాంగ్రెస్‌పార్టీకున్న వేలాదిమంది ఆర్థికవ్యక్తులు తమ అభ్యర్థుల తమ అభ్యులను ఎన్నికల ఆదికారులకు నివేదించినట్లుగా ప్రధాని అభ్యు వివరాలను ఎవరైనా తెప్పించుకొని తెలుసుకోవచ్చునని రక్షణమంత్రి అన్నారు.

ఇతర కాంగ్రెస్ నాయకులు, ఉద్యోగులూ ప్రధాని వెంట ప్రయాణం చేయలేదా అని రాజనారాయణ్ అడిగారు. ఈ విధంగా పాలకవర్గపార్టీ ప్రభుత్వ యంత్రాంగాన్ని ఎన్నికలలో నిష్పక్షపాత పైఖరికి ప్రమాదకరంగా విధించిన ఉపయోగించినందుకు యస్.యస్.పి జనసంఘ్ పార్టీలు అసమ్మతి తెలియచేయలేదా అని తీయన ప్రశ్నించారు.

ప్రధానితోపాటు విమానయానం చేసిన వ్యక్తుల వివరాలను తాను ఇవ్వలేనని స్వరణ్ సింగ్ అన్నారు.

స్పీకర్ తర్వాత విషయానికి జవాబు ఇవ్వవలసిందిగా కోరారంతో శ్రీయుతులు మురహరి, రాజనారాయణ్‌లు దీనిపై ఆర్డర్ గంట తర్వు కావాలని కోరారు.

అమెరికాలో భారత నాయకులపై అశ్లీల ప్రదర్శన

రాజ్యసభ సభ్యుల ఆగ్రహం

న్యూఢిల్లీ, మార్చి 28

'భారత ప్రధాని ఇందిరాగాంధి సాహసికోపాయ' అనే పేరుతో, ఆమెకూ - కేంద్రంలోని పలువురు కాంగ్రెస్ అధిష్టానవర్గ నాయకులకు మధ్య లైంగిక సంబంధాలను ఆపాదిస్తూ అమెరికాలో కొన్ని విశ్వవిద్యాలయాలలో ప్రదర్శించబడిన నాటకం విషయమై ఈరోజు రాజ్యసభలో పలువురు సభ్యులు ఆగ్రహం ప్రకటించారు.

ఇటువంటి అశ్లీల ప్రదర్శనవల్ల ఉభయ దేశాల మధ్య సంబంధాలు దెబ్బతినగలవని, వాషింగ్టన్‌లోని భారత రాయబార కార్యాలయం, అమెరికా ప్రభుత్వాన్ని హెచ్చరించిందని విదేశాంగమంత్రి చాగ్లా సభ్యులకి గల ప్రశ్నలకు జవాబుగా చెప్పారు. న్యూయార్క్‌లోని రెండు విశ్వవిద్యాలయాల్లో ఈ నాటకం ప్రదర్శించబడినట్లు భారత ప్రభుత్వం దృష్టికి వచ్చిందని విదేశాంగ మంత్రి వివరించారు. ఈ విషయంలో అమెరికా ప్రభుత్వానికి నిష్పక్షపాతంగా తీవ్రమైన నిరసన తెలియజేయడం జరిగిందని ఆయన అన్నారు.

ఈ ప్రదర్శనపట్ల అమెరికా ప్రభుత్వానికి కొన్ని తమ తీవ్రవిచారాన్ని వ్యక్తం చేశారని, అయితే ఇటువంటి ప్రదర్శనలను నిషేధించేందుకు అమెరికా ప్రభుత్వానికి ఉన్న అధికారాలు చాలా కుచ్చితమని విదేశాంగమంత్రి చెప్పారు.

ఈ నాటకాన్ని ప్రదర్శించిన క్లబ్‌పన్ను వైలెన్సు వగైరాలలోగలపాలను పురస్కరించుకొని, న్యూయార్క్ నగర అధికార్లు కొన్ని చర్యలు నిస్సుటికి తీసుకున్నారని, వీలయితే ఈ క్లబ్‌ను మూసివేసేందుకు కూడా ప్రయత్నించవచ్చునని అన్నారు.

భవిష్యత్‌లో ఇటువంటి ప్రదర్శనలు జరగకుండా మన రాయబార కార్యాలయం జాగ్రత్త వహిస్తుందని చెప్పారు.

ఈ ప్రదర్శన చూచిన మన విద్యార్థులే గాక, సభ్యత్వమున్న ఏ పౌరుడయినా బాధపడగలరని విదేశాంగమంత్రి అన్నారు.

ఇకముందయినా ఇటువంటి అశ్లీల ప్రదర్శనలు జరగకుండా ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుందని, అడిగిన ప్రశ్నకు శ్రీ చాగ్లా జవాబు చెప్తూ, "జరగకుండా చేయగలిగినదంతా చేస్తాం, ప్రదర్శనలు ఇవ్వకుండా ఇంకా ఆదేవని చేస్తే అనన్యాయంకాకుని, ఆ విషయం గురించి ఎట్టించుకోకుండా విస్మరిస్తాం" అని మంత్రి అన్నాడు.

37 సార్లు పాక్ విమానాలచే సరిహద్దు ఉల్లంఘన

తాష్కెంట్ ప్రకటన తర్వాత

న్యూఢిల్లీ, మార్చి 28

తాష్కెంట్ వప్పందం అనంతరం పాక్ స్టార్ విమానాలు, భారత గగన తలాన్ని 37 దఫాలు ఉల్లంఘించాయని రక్షణ మంత్రి స్వరణ్‌సింగ్ ఈరోజు రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.మొత్తం 188 మంది ఆర్మ్‌డ్ చేయబడినట్లు, వారిలో 22 మందిపైన దోపిడీ, వగైరా కేసులు వున్నాయనీ చెప్పారు.

ఉక్కు ఉద్యమం సందర్భంగా అరెస్టు చేయబడిన వారందరినీ విడుదల చేయవలసిందిగా కోరుతూ, శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రభుత్వాన్ని కోరారని చెబుతూ, వారిని విడుదల చేశారాలని శ్రీ భూపాల్ అడుగగా ముఖ్యమంత్రి పై సమాచారం తెలియజేశారు.

కొత్త శాసనసభ ప్రారంభ సమయంలో మిగిలిన 22 మందిని విడుదల చెయ్యడం సంచితని మూర్చిస్తూ న్యాయమని శ్రీ నాగిరెడ్డి అన్నారు. ఇంకా డిఫెన్స్‌లోవున్న వారిలో కొంతమంది విద్యార్థులను వారి పరీక్షలకు వెళ్ళవలసి వుందనీ కూడా ఆయన అన్నారు.

అరెస్టు చెయ్యబడిన విద్యార్థుల విషయాన్ని ఆ ప్రాధాన్యంగా భావిస్తున్నారనీ, ఇతరులనీ చెప్పారు. దహనాలలో పాల్గొన్న విద్యార్థుల విషయంలో ప్రభుత్వం ఏమీ చెయ్యలేదనీ ముఖ్యమంత్రి సమాధానం చెప్పారు.

ఉక్కు ఉద్యమంలో చనిపోయినవారి కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలని ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ ని. వి. కె. రావు డిమాండు చేశారు.

మృతుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించేవిషయం ఆలోచిస్తామని ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి చెప్పాడు.

ఉక్కు ఆందోళనలో జరిగిన కొన్ని అవాంఛనీయ సంఘటనలకు ప్రభుత్వం కూడా బాధ్యత వహించవలసి వుంటుందని శ్రీ నాగిరెడ్డి అన్నారు.

ఇంకా విచారణలో వున్న కేసులు కూడా ఉపసంహరించుకున్న కేసుల వంటి మేనని మూలవిషయంలో ప్రభుత్వంవహకరాయ నాని చెప్పామని కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ వల్లభరాయు చెప్పారు శ్రీపతి కె. జె. ఈశ్వరీబాయి కూడా మేమయ్యే వ్యాన విషయాన్ని బలపరిచారు.

గతంలో ఆ విధానికి ఆలోచించామని, ప్రస్తుతం ఈ విధానాన్ని అనుసరించడం లేదని ముఖ్యమంత్రి ఎమాధానం చెప్పారు. కేవలం విద్యార్థులపై మాత్రమే కేసులు ఉపసంహరించాలని అనుకోవడం లేదని అన్నారు.

కాకినాడరేవుద్వారా ఉక్కు యినుము ఎగుమతి అభివృద్ధి

కాకినాడ, మార్చి 28

కాకినాడ రేవుద్వారా ఫారెన్‌లో ఉక్కు కర్మాగారంలో ఉత్పత్తి అయిన, లక్ష టన్నుల ఉక్కు యినుమును ఎగుమతి చేయటానికి ప్రభుత్వం పథకాలు వేస్తున్నది.

క్రమంగా ఈ రేవునుండి ఇంకా ఉక్కు యినుము ఎగుమతిని అభివృద్ధిచేస్తారు.

గత నెలలో తాకేరేవుద్వారా మూడు నాకలలో 47,000 టన్నుల ఉక్కు యినుము ఎగుమతి చేశారు. ఈ ఎగుమతి ద్వారా ఓడరేవు రూ. 23 లక్షల విదేశీ ద్రవ్యమును లభ్యమయింది.

కిలోయినుకింది లభించే ఓడరేవు ద్రవ్య ఫారకంగా ఈయొత్తం లభిస్తుంది.

హైదరాబాద్‌లో బ్యాంకి ఉద్యోగుల ప్రదర్శన

ముఖ్యమంత్రికి వినతిపత్రం

హైదరాబాద్, మార్చి 27

హైద్రాబాద్‌లో బ్యాంకి పీకి నుంచి బ్యాంకి ఉద్యోగులు ఈరోజెగింపుగా బయలుదేరి కార్మిక మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ ఇంటికి వెళ్ళి ఒక వినతి పత్రం సమర్పించారని ప్రదేశ్ బ్యాంకి ఉద్యోగుల సమాఖ్య సహాయ కార్యదర్శి జారీ చేసిన పత్రికా ప్రకటనతో తెలిపారు.

కో ఆపరేటివ్ బ్యాంకి ఉద్యోగుల కోర్కెలను వెంటనే తీర్చాలని, 1966 జూలై 1 వ తేదీనుంచి తాత్కాలిక భృతి క్రింద పేతనంలో 25 శాతం వెంపును అమలు జరపాలని విజయవాడ సెంట్రల్ కో ఆపరేటివ్ ఉద్యోగుల సమ్మెకు మద్దతు వెంటనే తిని వరోధ్‌చేపట్టాలని ఆ వినతిపత్రంలో కోరారు.

వి. సి. సి. బ్యాంకు సమ్మె 45 రోజులుగా సాగడం, 10 రోజులుగా నిరాహారదీక్ష సాగిస్తున్న బ్యాంకి ఉద్యోగుల నాయకులు శ్రీ ఎ. సుందరరావు 10 పౌండ్ల బరువు కోల్పోవడం ఆందోళన కలిగిస్తున్న దని వి. సి. సి. బ్యాంక్ వివాదాన్ని వెంటనే పరిష్కరించాలని బ్యాంక్ ఉద్యోగుల ప్రతినిధులు హెచ్చరించారు. ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే కదలకపోతే, బ్యాంకి ఉద్యోగుల ప్రత్యక్షకార్యాచరణకు ఉపక్రమించవలసివస్తుందని వారు హెచ్చరించారు

"నన్నెవ్వరూ ఎత్తుకపోలేదు"

వి. సి. సి. బ్యాంకు సేవింగ్స్ అకౌంటు గుమాస్తా ప్రకటన

విజయవాడ, మార్చి 28

తనను ఎవరో బలవంతంగా ఎత్తుకొని పోయారని వచ్చిన ఆరోపణ వాస్తవం కాదని తెలుపుకూ వి. సి. సి. బ్యాంకు సేవింగ్సు అకౌంటు గుమాస్తా శ్రీ కోగంటి బాలకృష్ణుడు ఇలా ప్రకటిస్తున్నారు.

"నేను విజయవాడ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులో సేవింగ్సు ఆకౌంటు గుమాస్తాగా పనిచేయుచున్నాను. నేను మార్చి 21 వ తేదీరాత్రి నాస్వంత పనులపై వెళ్లడుగా మార్చి 22, 23, 24, 25, 26 తేదీల పబ్లిక్ సెలవులను వినియోగించుకొనుటకు అన్ననుతి కోరుతూ, మార్చి 28 వ తేదీన క్యాజువల్ లీవు కోరుచూ సెలవు దరఖాస్తు వి. సి. సి. బ్యాంకు కార్యాలయానికి పంపుకొన్నాను. నా స్వంత పనులపై తిరుగుచుండగా, నన్ను ఎవరో బలవంతంగా ఎత్తుకొనిపోయినట్లు కంకిపాడు పోలీసు స్టేషన్‌కు రిపోర్టు ఇచ్చినట్లు నాకు తెలిసినది. నేను ఎవరిచేతను ఎత్తుకొనబడలేదు. నా స్వంత పనులపై వెళ్ళితిరిగి వచ్చినాను

రేడియో

శుక్రవారం – మార్చి 31
శక 1888 ★ చైత్ర : 10

విజయవాడ

357.1 మీ (840 కి॥సై)

ఉదయం : 6.00 వందేమాతరం. భక్తి గీతాలు; 6.10 భక్తిరంజని; 6.40 ఆం. వా: 6.45 సూ క్రియుక్తాపళి; 6.50 బతారుధరలు; 6.55 విరామ సంగీతం: 7.00 తె. వా; 7.15 గాంధీ మార్గం: 7.40 సుబ్బ సంగీత; 8.00. ఆం. వా; 8.15 హిం. వా; 8.30 హైా. వరకే; 9.00 ప్రసార సమా ప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికులకు; 1.00 వనితా వాణి; 1.30 ఆం. వా: 1.40 హిం. వా; 1.50 తె. వా; 2.00 ప్రసార సమా ప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 హైా. రికే, 6.00 ఆం. వా; 6.05 ప్రాం. వా: 6.15 వాద్య బృందం; 6.25 ముఖ్య ప్రకటనలు; 6.30 పంటసీమలు: 7.00 తె. వా; 7.15 జయభేరి – రూపకం; 7.30 యయెన్: 8.40 ఫిల్మ్ సుండి రికే; 8.50 ఈ రోజు ప్లామెంటు; 9.00 ఆం. వా; 9.15 వార్తలు; 9.20 విరామసంగీతం; 9.30 హైా. రికే; 10.00 ఉస్తాద్ ఇదేగుంటా ఆల్ ఇండి. 10.00 ఆం.వా; 10.35 జనగణమన-ప్రసార సమా ప్తి.

హైదరాబాద్ – (ఎ)

407.4 మీ. (740 కి॥సై.)

ఉదయం. 6.00 వందేమాతరం.భక్తిగీత ధ్వని; 6.10 భక్తిరంజని. 6.40 ఆం. వా: 6.45 సూ క్రియుక్తాపళి; 6.50 వ్యవగొష్ఠి; 7.00 తె. వా; 7.15 గాంధి మార్గము; 7.40 విరామ సంగీతం; 7.45 భక్తిరంజని సంగీత; 8.00 ఆం. వా; 8.15 హిం. వా; 8.30 ఖయాల్, 9.00 ప్రసార సమా ప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మిక లకు; 1.00 వి. రికే; 1.30 ఆం. వా: 1.40 చిత్ర పత్రి సే; 1.50 తె. వా; 2.00 వాతావరణ పూదన; 2.10 ఉ. వా. 2.20 ప్రాంతీయ సంగీత, 2.30 ప్రసార సమా ప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 లలిత సంగీతం; 5.50 ఎద్యసారనం; 6.00 ఆం. వా: 6.05 ప్రాం. వా: 6.15 ప్రాం. వా- ఉర్దూ; (హైదాబాద్ – కడపటి మాత్రమే); 6.35 ముఖ్య ప్రకటనలు: 6.30 గ్రామస్థుల రేడియోగోష్ఠి; 7.00 తె. వా; 7.15 వి. రికే; 7.30 ఏ. రికే; 7.40 అంగ్లం; 8.50 తరోజు పార్లమెంటు; 9.00 ఆం. వా; 9.15 ఉ. వా; 9.30 సాహిత్య నందిని; 10.00ఖయాల్; 10.30 ఆం. వా; 10.35 హిం. వా: 10.40 వాతావరణ సూచన జనగణ మన - ప్రసార సమా ప్తి.

హైదరాబాద్ – (బి)

కడప

333.3 మీ. (900 కి॥సై)

సా॥ 5.30 నుండి రాత్రి 11.10 వరకు

శనివారములు మాత్రం

సా॥ 5.30 నుండి రా॥ 11.10 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కి॥సై.)

సా॥ 5.30 నుండి రా॥ 11.10 వర ఁ

89.42 మీ (3355 కి॥సై)

(హైదాబాద్ మాత్రమే)

8.00 హైా. ఏ. వరకే, 8.30 జనసారంగపాణి; 9.00 ప్రసార సమా ప్తి.

42.02 మీ (7140 కి॥సై)

(హైదాబాద్ మాత్రమే)

మధ్యాహ్నం : 12. 0 హైా. ఏ, వరకే; 2.10 వాద్యసంగీతం; 2.20 హైా. ఏ వరకే, 2.30 ప్రసార సమా ప్తి.

62.50 మీ (4800 కి॥సై)

సాయంత్రం: 5.30 హైా.ఏ వరకే: 7.00 తె. వా; 7.15 హైా. ఏ. వరకే; 9.15వార్తలు; 9.20 విరామ సంగీత. 9.30 హైా. ఏ. వరకే, 10.00 కన్నడం బాలబ్రహ్మణ్యం: 10.30 హైా. ఏ వరకే; 10.40 జన గణమన - ప్రసార సమా ప్తి;

మద్రాసు – (బి)

211.3 మీ. (1420 కి॥సై)

ఉదయం: 6.00 వందేమాతరం, మంగళ గానం; 6.40 అం వా: 6.45సంగీతాభ్యుదయం; 7.00 తె. వా: 7.15 సంగీత పంజరి; 7.30 నాదస్వరం; 8.00 ఆం.వా: 8.15 సమా ప్తి.

మధ్యాహ్నము: 11.55 ప్రాంతీయ తెయిదిగళ్: 1.00 అంగ్లం: 1.30 ఆం వా: 1.40 హిం. వా: 1.50 తె. వా: 2.00 ప్రసార సమా ప్తి.

(5.30 నుండి 6.40 వరకు 80.78 మీ.మాత్రమే)

సాయంత్రం 5.30 అంగ్లం,6.00ఆం.వా; 6.05 ప్రాంతీయ తెయిదిగళ్, 6.15 విరామ సంగీత; 6.20 వాతావరణ సూచన.స్థానిక ప్రకటనలు; 6.45 సంగీత పంజరి; 7.00 తె. వా: 7.15 జయభేరి పూజకం; 7.30 విద్యా విద్యాలయాలు; 8.00 ఆంగ్లము: 8.10 విరాము సంగీతం, 8.15 ఎమురిగీతం, 8.30 ఈనెంపాట; 8.35 విరాము సంగీత; 8.40 ఆంగ్లం; 8.50 ఈరోజు పార్లమెంటు; 9.00 ఆం. వా, 9.15 వార్తలు; 9.20 విరాము సంగీత. 9.30 అంగ్లంలో 10.35 జన గణ మన - ప్రసార సమా ప్తి.

మీయవాడ, మార్చి 28

సంచితులు బీహారి ప్రవాసకార్మిక సంఘం తమ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ నున్న సమస్యలపరిష్కారం ఇటీవల ఇక్కడ జరిగిన ఒక సభలో తీర్మానించి చేసింది (వి. వి.)

ఏలూరు ప్రజల నీటికొరత పరిష్కారక్కపి సల్పిందెవ్వరు?

గత పదేండ్లుగా ఏలూరు పట్టణ ప్రజలకు నీటి సమస్య జీవన్మరణ సమస్యగా తయారయింది. ఒక బిందెను సీర్కొనడం పంపుల దగ్గర శ్రీమంతుల వంటి విద్వాంసులు మైళ్ళకొలదీ పంపులమధ్యలో పంపుకొండలో గంటల తరబడి నిలబడివున్నా ఖాళీబిందెలతో తిరుగు ముఖం పట్టిన రోజు లెన్నో వున్నాయి పంపుల దగ్గర శ్రీమంతుడే దాదాపు. బహిరంగ యుద్ధాలు కళ్ళారా చూస్తే మానవత్వం కలిగి వున్న వాళ్ళెవ్వరూ సహించి చూడలేనట్లు. ముఖ్యంగా ఎట్టణంలో రెండవ భాగమైన గాంధీనగరంలో ఇలాంటి పరిస్థితులు కళ్ళారా కన్పిస్తాయి.

ఇప్పటికి 41 సంవత్సరాలకు పూర్వం 50 వేలమంది ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని రూపొందించబడిన పంపునీటి సరఫరా పథకమే ఈనాటివరకూ అమల్లో వున్నది. ఈనాడు పట్టణవాసుల లక్ష్యమైతే వున్నది ఆంధ్రనాయకుడిగనం పైగా పెరిగి దున్నమాట. గతంలో 50 వేలమంది ప్రజల అవసరాలకు ఉపయోగపడే దానికన్నా రెట్టింపు నీటి సరఫరా కావాలి. జనాభా పెరుగుదలను దృష్టిలో పెట్టుకొని నీటిసరఫరాసౌకర్యము అన్నివిధాలా శాస్త్రీయ దృక్పథంతో మాపుచేసుకోంటూపోతే ప్రజల కీరాదు నీటిమొత్తికి సీర్పడేకాదు పట్టణంలో పుట్టుప్రాంతాల్లో చెరువులు,దాపున వున్నాయి అని పేరుతో హృతమే మిగిలి వున్నాయి, వాటిలో నీటిని త్రాగడానికి ఉపయోగపడవు సరికదా. వాటిలుట్కూడా ఉపయోగపడవు. చెరువుల్లో, బావుల్లో ఊరక తీయించడం, నాచుతీయించి నీటిని శుద్ధపరచి ప్రజల ఉపయోగానికి అందుబాటులోపుంచే నాధుడే కనుపై పోయాడు. వాటి ఉపయోగం లేక ఎక్కువభాగం చెరువులు, బావులు మూసి బడ్డాయి.

మున్సిపల్ ఇంజనీరింగ్ శాఖాహారి అవిష్యం

ప్రజలకు నీటి యిబ్బంది తీవ్రంగా స్థానిక మునిసిపల్ ఇంజనీరింగ్ డిపార్టు మెంటువారు పరిష్కారం పట్టకుండా ఆపలం బించలేనని చెప్పక తప్పదు. నీటి యెద్దడికి పూర్తి బాధ్యత పై డిపార్టుమెంటువారిదే. ఈ కాంగ్రెస్ (శ్రేయోరాజ్యం) ప్రకృతి ప్రసాదించే నీటికూడ కనుపైపోయింది. నీటి కొరతవల్ల ప్రజల్లో తీవ్రఅసంతృప్తి ఆందోళన చెలరేగింది. శ్రీయుత తమంతట తాము ధాళి బిందెలతో మునిసిపల్ అధికారుల వద్దకు, జిల్లా కలెక్టరు వద్దకు తరలి వెళ్ళిన రోజులుకూడా వున్నాయి. ప్రజల దుర్భరాదారణను అర్థం చేసికొన్న కమ్యూనిస్టు కౌన్సిలర్లు, ఎట్టకేలకు అమ్మదయ వాడులు కలసి 1953-56 సంవత్సరాల్లో ప్రజలు రోడ్డుమీదకు రాకుండా చేసారు

ఉత్పత్తిని పెంచే బడ్జెట్‌ను సమర్పిస్తానని మురార్జీ ఉంబాలు

తాత్కాలిక బడ్జెట్‌పై జరిగిన చర్చ సందర్భంలో భూపేష్ అడ్డు సవాళ్ళకు ఆర్థికమంత్రి కుంటి సమాధానాలు

న్యూఢిల్లీ, మార్చి 28

ఉత్పత్తిని అభివృద్ధిచేసే దృక్పథంతో కేంద్ర ప్రభుత్వ నూతన బడ్జెట్ రూపొందించబడుతుందని రాజ్యసభలో తాత్కాలిక బడ్జెట్‌పై జరిగిన చర్చకు ఆర్థికమంత్రి మురార్జీ జవాబుచెప్తూ ఈరోజు అన్నారు

మురార్జీ 45 నిముషాలపాటు చేసిన ప్రసంగంలో అత్యధిక భాగాన్ని కమ్యూనిస్టపక్ష నాయకుడు శ్రీ భూపేష్‌గుప్తా చేసిన విమర్శలకు జవాబు చెప్పుకోడానికి, ఆయన సూచనలను తిరస్కరించటానికి ఉపయోగించారు. శ్రీ మురార్జీ చర్చకు జవాబు చెప్పే సందర్భంలో పలు దఫాలు కమ్యూనిస్టు నాయకుని అడ్డు సవాళ్ళను ఎదుర్కొనవలసి వచ్చింది.

వచ్చే ఏడాదిలో పెట్టదలచిన రక్షణ వ్యయంలో కోతపెట్టే ప్రతిపాదన ఏదీలేదని మురార్జీ అన్నారు. నైకట్యత, గౌరవం అన్నింటి కంటే ముఖ్యమని చెప్పారు.

దేశాయి జవాబుకు ముందు ప్రతిపక్షం తరపున బడ్జెట్‌పై చర్చను శ్రీ భూపేష్ గుప్తా ముగిస్తూ, ప్రభుత్వ విధానాలను అతి తీవ్రంగా విమర్శించారు. ఇందిరాగాంధి మంత్రి వర్గ ఏర్పాటు తీరు తెన్నులను కమ్యూనిస్టు నాయకుడు అవహస్యం చేశారు.

మురార్జీ చర్చకు జవాబు చెప్తూంటే భూపేష్‌గుప్తా, ఆయనకు ఎదుర్కొన్న పలు పరిణామాల్లోనే ఆసక్తికరమైన వాగ్యుద్ధం జరిగింది.

కాంగ్రెస్‌లో ముఠా తగాదాల గురించి, కమ్యూనిస్టు నాయకుడు ప్రస్తావించటం సబబుకాదని, కాంగ్రెస్ ఐక్యంగా పుండగా కమ్యూనిస్టుపార్టీ రెండు పార్టీలుగా చీలిపోయిందని మురార్జీ అన్నారు.

రూపాయి విలువ తగ్గింపు నిర్ణయానికి వాస్తవంగా ఆర్థికమంత్రి మొరార్జీ దేశాయి సుమారు 6 నెలలకు ముందే తీసుకున్నారని, ఆ విషయం ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధికి కూడా తెలియదని, ఆ నిర్ణయం ప్రకటించిన తర్వాతనే ఆమె దానిని ఆమోదించారని భూపేష్ ఆరోపించారు.

ఈ ఆరోపణను మురార్జీ ఖండించారు. ఆ నిర్ణయం ప్రకటించటానికి ముందు ఆయన ప్రధానమంత్రితో చర్చించారని, ఆమె ఆమోదం పొందారని చెప్పారు.

ఆ నిర్ణయం ప్రకటించటానికి ముందు ఆయన ప్రధానమంత్రితో చర్చించారని, ఆమె ఆమోదం పొందారని చెప్పారు.

రూపాయి విలువ తగ్గింపు

సాగర్ నిర్మాణానికి ప్రభుత్వం

నర్సారావుపేట, మార్చి 29

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం తన సంవత్సరం కేటాయించిన మొత్తాన్ని బట్టిచూస్తే మరో రెండు మాసాలలోనే ప్రాజెక్టు పని నిలిచిపోతుందని ఇక్కడి ప్రాజెక్టు అధికారులు భావిస్తున్నారు.

ప్రభుత్వం 1967-68 ఆర్థికసంవత్సరానికి రు. 8.50 కోట్లు ప్రాజెక్టు పనికి కేటాయించిందనీ, దీనిలో తమ్మీ అవుటుకు కాంట్రాక్టర్లకు చెల్లించవలసిన బకాయిలు రు. 2 కోట్ల రూపాయలకు పైగా వున్నాయని వారు చెబుతున్నారు. కాగా సీలింది ఇప్పుడైతం ఉద్యానన జరగ గలదని భావింప బడుతున్నది.

కోట్ల అవసరమౌతుందని. ఈ మొత్తంపోతే ఇక మిగిలిన మొత్తం 2 నెలలుమాత్రా సరిపోవని వారు చెప్పుకున్నారు.

గత సంవత్సరం రు. 15 కోట్ల గ్రాంటు వస్తేనే ఈ ఆర్థిక సంవత్సరం ఆఖరుకు ఏమీ మిగలకపోగా కాంట్రాక్టర్లకు చెల్లింప వలసిన బకాయి రు. 2 కోట్ల దాకా మిగిలి పోయిందని వారు అంటున్నారు.

పాపుపు పేరుతో సిబ్బందికోత

ఇటీవలా వుంటగా ప్రభుత్వం పొదుపు పేరుతో సిబ్బందిని తగ్గిస్తున్నది. నాగార్జున నగర్ ప్రాజెక్టు లింగంగుంట వర్క్‌షాప్‌లో ఇప్పటికి 25 మంది సూపర్‌వైజరీ సిబ్బందిని తొలగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది త్వరలోనే గుమస్తాలు, తదితర సిబ్బందికి ఉద్వాసన జరగ గలదని భావింప బడుతున్నది.

శ్రీ తీగల విమర్శ

(1 వ పేజీ తరువాయి)

విషయం పట్టించుకొనేటంతకే లభించలేదు శ్రీడీ కార్మికులను తొలగించడం గురించి చెప్పిన విషయం వాస్తవం యిదే స్థితి.

వ్యవసాయ కార్మికుల కనీస వేతనాలను అమలుపరిచే కొరకు జిల్లాకొక ఇన్‌స్పెక్టర్ చొప్పున వున్నాడు. ఈ ఇన్‌స్పెక్టర్లను ఆయా జిల్లా కేంద్రంలో వారు కార్మికుల కొరకు యివ్వగల్గుతున్న తోడ్పాటు ఏమీ లేదు. హనుమంతరాయుడు పెద్దాపురం గ్రామంలో వ్యవసాయ కార్మికుల పట్టం విషయంలో రోజుకి యాభయి పైసలకు వివరించుకున్నాడు. ఇదంతా ఈ ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిదర్శనం.

హనుకోటలో ముచ్చివీధి కొరత

హనుమకొండ పట్టణంలో మంచినీటి కొరత చెప్పుకోదగింది. హనుమకొండలో త్రవ్వించిన బావుల్లో ఐదడుగు వర్షపు. ప్రతి సంవత్సరమూ మార్చిలోనే యీ నీటి ఎద్దడి మొదలై అయిదారు నెలలపాటు బిందెడు నీళ్ళకు కటకటలాడుతుంటారు.

దోమకొండ, హనుమకొండ, వర్ధన్నపేట, పట్టణాలకు సుమారైన మంచినీటి పథకాలను వెంటనే అమలుజరపాలి, వలిగొండ ప్రాజెక్టుకు కేటాయించిన 2 లక్షల మొత్తం చాలా స్వల్పం, ఈ కేటాయింపును పెంచి ప్రాజెక్టు నిర్మాణం త్వరగా పూర్తిచేయాలి. అదేవిధంగా కరంచాల చెరువు మరమ్మత్తు కూడా చాలా కాలంగా నిలిచిపోయివున్న పరిస్థితిని శ్రీ తీగల తమ్మవనం గంలో ప్రస్తావించారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ప్రగడ కోటయ్య మాట్లాడుతూ, గుంటూరుజిల్లాలోని వాడేరును మంచి రేవుగా ఉపయోగించడానికి అభివృద్ధికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని అన్నాడు. గుంటూరుజిల్లా సముద్రతీరంలో వివసించే కూలీల పరిస్థితులను మెరుగు పరచడానికి ప్రభుత్వం ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని అన్నారు.

మద్యనిషేధాన్ని ఎత్తివేయ గూడదని అన్నాడు. మొదటిస్థ విధానంలో కొన్ని మార్పులు చేయాలని అన్నాడు.

ఇండిపెండెంటు సభ్యుడు, శ్రీ పాండు రంగారెడ్డి ప్రసంగిస్తూ ఆహారసమస్య నుండి బయటపడాలంటే వ్యవసాయంలో కొత్తపద్ధతులను ప్రవేశ పెట్టాలనీ, విద్యుత్ రాగానాడానీ అన్నాడు. కార్మికులను రిక్రూట్ చేయగూడదని అన్నారు. మద్యనిషేధాన్ని ఎత్తివేయాలని డిమాండ్ చేశాడు.

ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ కె. రామయ్య ప్రసంగిస్తూ 60. వేల ఎకరాలకు నీరు అందించే తుంగభద్ర ఎగువకాలువ రెండవ ఎళను వెంటనే ప్రారంభించాలని కోరారు.

కాంగ్రెస్ సభ్యుడు కృష్ణంరాజు బహుమూర్ ప్రసంగిస్తూ శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలో చౌక డిపోలు పెట్టాలని అన్నారు.

ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ వెంగయ్య ప్రసంగిస్తూ వందాయతీరాజ్ శాఖలోని సిబ్బందిని రిక్రూట్ చేయడానికి అవకాశం వున్నదని అన్నాడు.

శ్రీ రామవంద్రారెడ్డి (కాం) మాట్లాడుతూ దేశం అభివృద్ధికావాలంటే పన్నులు వెయ్యక తప్పదని అన్నాడు.

శ్రీ వెంకటరెడ్డి (కాం) ప్రసంగిస్తూ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలకు కేటాయించే నిధులు చాలడంలేదని అన్నారు.

శ్రీ బుచ్చిరాయుడు (ఇండి) ప్రసంగిస్తూ మద్యపాన నిషేధం యెత్తివేయాలని అన్నాడు, ఇది ప్రజాభిప్రాయానికి వ్యతిరేకమే కాకుండా అధికారులు అవినీతిపరులయ్యే అవకాశం వుందని అన్నారు.

శ్రీ వెంకటనారాయణ (కాం) ప్రసంగిస్తూ యీ సంవత్సరాంతానికి ఏలూరు, కైకలూరు కాలువను పూర్తిచేయాలని అన్నారు

రవాణా, కమ్యూనికేషన్లకు బడ్జెట్‌లో చేసిన కేటాయింపులు చాలవని అన్నారు.

శ్రీ బి.వి. రామయ్య (ఆర్.పి.ఐ.) ప్రసంగిస్తూ, భూమిని జాతీయం చేయాలనీ ఆహారోత్పత్తికి వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు ప్రవేశ పెట్టాలని అన్నారు. హరిజనులకు ఉపకారవేతనాలు యిచ్చేందుకు చేసిన కేటాయింపులు చాలలేదని అన్నారు. శ్రీ ఎస్. ఆర్. వి. యస్. అప్పల నాయుడు (కాంగ్రెస్) ప్రసంగిస్తూ విశాఖపట్నంలో నీటి పారుదల వనరుల అభివృద్ధి చేయాల్సిన అవసరం వుందని అన్నారు,

శ్రీమతి ఈశ్వరీబాయి (ఆర్. పి. ఐ.) ప్రసంగిస్తూ ప్రభుత్వం నడుపుతున్న వరిశ్రమలలో అన్తర్వ్యవస్థ విధానాలను ప్రవేశపెట్టాలని అన్నారు. మరింత ఆధునికమైన, ఉపయోగకరమైన యంత్రాలను స్థాపించి వాటిని లాభదాయకంగా నడవవచ్చునని అన్నారు. వాణిజ్య వస్తువులపై పునర్వ్యవస్థీకరించాలని దీనివల్ల యెక్కువ ఆదాయం చెయ్యవచ్చునని అన్నారు.

రాష్ట్ర కేటాయింపుల మీద కేంద్రం పెత్తనం:

శాసన మండలిలో ముఖ్యమంత్రి విమర్శ

హైదరాబాద్, మార్చి 29

కేంద్రా కీ రాష్ట్రాలకూ మధ్య ఆర్థిక వనరుల సమ్మతాటు అసురం. అవిలేకపోవడం వలన జరుగుతూ అసాధ్యం అని ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నిన్న సాయంత్రం శాసనమండలిలో, రెండు రోజుల పాటు జరిగిన తాత్కాలిక బడ్జెట్‌పై జరిగిన చర్చకు సమాధానమిస్తూ చెప్పాడు.

తిరిగి కేటాయింపులూ యా రాష్ట్రాల వనరులను అనుసరిస్తూనూ, మొత్తం దేశం పరిమితులను లోబడి వుండాలి అని ఆయన అన్నారు

కేంద్రం పెత్తనం

రాష్ట్రాలపై కేటాయించిన నిధులమీద కేంద్రం పెత్తనాన్ని ఆయన ఖండించాడు. ప్రతిసారి రాష్ట్రా అధికారులు, మంజూరీల కోసం హైదరాబాద్ నుంచి ఢిల్లికి పరుగులు పెట్టడం బాగుండదు. అనేకసంగాల్లో మనం ప్రవేశిత లక్ష్యాలను సాధించడంలో వివలం అవడానికి యీ కేంద్ర అజమాయిషీలే కారణం అని ఆయన అన్నారు.

కనీసం విద్య, ఆరోగ్యం, వ్యవసాయం లఘుపరిశ్రమలు వంటి వాటికి కేటాయింపు పాంచి. నిధులపైనా ఖర్చుపెట్టుకొనే స్వేచ్ఛ రాష్ట్రాలకుండాలి. ఇది నీ డబ్బు, నా డబ్బు కాదు. మొత్తంఅంతా ప్రజల డబ్బు అన్నాడు ఆయన.

ప్రణాళికా సంఘాన్ని పునర్వ్యవస్థీకరించడం అన్న ప్రతిపాదనవల్ల ఆయన హర్షం వ్యక్తం చేశాడు.

నిర్బంధంగా కుటుంబ నియంత్రణ అమలుపరుస్తామని ఆయనచెప్పారు.

మద్యనిషేధం రద్దు గురించి పలుపుపత్రికలు చేసిన డిమాండ్‌ను ప్రస్తావించి, అది విధానానికి సంబంధించిన అంశమనీ, అందుకని దాన్ని గురించి చాలా జాగ్రత్తగా మాట్లాడాల్సి వుందని ముఖ్యమంత్రి అన్నారు. అయితే ప్రస్తుత మద్యనిషేధ చట్టాన్ని సవరించాల్సిన అవసరం వుందని తాను నిర్ధారణకు వచ్చానని, దొంగ సారా తయారీని కఠినంగా అణచివేసేందుకు, త్రాగుబోతులను ఆసాటుపడిన వారికి మరికొంత స్వేచ్ఛ యిచ్చేందుకు వీలుగా చట్టానికి కొన్ని సవరణలను వచ్చే శాసనసభా సమావేశంలో ప్రభుత్వం ప్రవేశ పెడుతుంది అని ఆయన చెప్పాడు.

విజయవాడకు విమానాశ్రయం

న్యూఢిల్లీ, మార్చి 28

గుంటూరు - విజయవాడలపక్క విమానాశ్రయాన్ని నెలకొల్పే విషయం ప్రభుత్వ పరిశీలనలో వున్నదని లోక్‌సభలో పౌర విమానయాన శాఖమంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ శ్రీ మద్ది సుబ్బరాయుడు ప్రశ్నకు సమాధానమిస్తూ తెలిపాడు.

నెల్లూరు జిల్లాలో స్వల్ప భూకంపన

దర్శి, మార్చి 28

నెల్లూరుజిల్లా దర్శి, కురిచేడు పున్నగుంపాంతాల్లో నిన్న మధ్యాహ్నం 1.45 గంటల ప్రాంతంలో కొద్ది సెకండ్లపాటు భూమి కంపించింది. దీంతో ప్రజాభీకరం భీతిల్లి బజార్లలోకి పరుగెత్తారు.

రాష్ట్ర శాసనసభలో సంయుక్త విరోధి దళాన్ని నెలకొల్పాలి అనుకుంటున్నట్లు యస్. యస్. పి. కార్యకర్తల టి. చౌదరి చెప్పారు.

భారతదేశములోని అన్ని ప్రధాన కేంద్రములలో

రేపే ఉదయం ఆటతో ప్రారంభం!

రాజ్‌శ్రీ ఫోస్టా సమర్పించు

• అనిత •

(ఫూర్తిఈస్ట్‌మన్ కలర్)

శ్రీ మారుతి - విజయవాడ
శ్రీ విజయ - రాజమండ్రి

— శ్రీ వెంకటరమణ రిలీజ్

SUVARNA

దిగ్విజయముగా నడుచుచున్న 4 వ వారం

శ్రీనివాసమహల్ - విజయవాడ
నాజ్ లిటిల్ బిగ్ ఎ. సి. - గుంటూరు

ఉత్తర హిందూదేశంలో 50 కేంద్రాల్లో శతదినోత్సవం జరుపుకొంటున్న కలుషనిర్మ

దేవేంద్ర గోయెల్స్

దస్ లాఖ్

మ్యూజిక్: రవి — దర్శకుడు: దేవేంద్రగోయెల్

—వైజయంతి లీలిక్

అజాక్స్

మామూలు గుడ్డకాగితాలకన్నా మన్నికయినది

అమ్మకపడం వున్న ఏ వర్ణంగినేయినా అడగండి-అజాక్స్‌మ మెండిగ గుడ్డ కాగితం లేదనే చెపుతాడు. తక్కువ శ్రమతో ఎక్కువ అందాన్నివ్వడానికి అజాక్స్ ఎంతో మేలయినది. ఎంతోకాలం వుంటుంది గమక, యిది మంచి పాదుపుకారి కూడా.

ఉపయోగించుకోండి: తక్కువధరకు కాగితం కోసం తూతబంగలతో ఎంతో వ్యత్యాసం.

డబ్బా సమయమూ కలసిరావాలంటే అజాక్స్‌నే ఎన్నుకోండి!

కార్బోరండమ్ యూనివర్సల్ లిమిటెడ్
11/12 నార్త్ బీక్ రోడ్, మద్రాసు-1.

మా వారందరూ, గొప్పవారే! ఆబాలగోపాలాన్ని ఆకర్షిస్తున్న ఉత్తమ చిత్రం!

4 వ వారం



దర్శకత్వం: ప్రత్యగాత్మ

మా వదిన

నిర్మాతలు: బాబూ రావు.... ప్రసాద్

5 వ వారం

తప్పక చూడండి!

కథాగమనంలో వినూత్న విధానాన్ని అనుసరించిన విశిష్ట సాంఘిక చిత్రం



గౌతమి పిక్చర్స్

నిర్దోషి

దర్శకత్వం: కథ వి. దాదామిరాసీ
నిర్మాత యన్. రామబ్రహ్మం

డిస్ట్రిబ్యూటర్స్ ఆంధ్ర గౌతమి
తెలంగాణా శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ రాయలసీమ విజయా పిక్చర్స్
మైసూరు, మోనోమూవీస్

VIJAYA

STUDIO

తర్లుపాడు సమితిలో వీచర్ల అక్రమ బదిలీలు

జనరల్ ఎన్నికల్లో తనకు పనిచేయలేదనే కక్షతో స్థానిక శాసనసభ్యుని చర్య

దర్శి, మార్చి 29

నెల్లూరుజిల్లా దర్శితాలూకా తర్లుపాడు పంచాయతీ సమితికి చెందిన 80 మంది ఉపాధ్యాయులు జనరల్ ఎన్నికల్లో తన ఎన్నికల ప్రచారంలో పాల్గొనలేదనే కక్షతో సమితి అధ్యక్షుడు, ప్రస్తుత ఎం ఎల్: ఏ వారిని జిల్లాలోని ఇతర బ్లాక్‌లకు బదిలీ చేశారు

అవకాశవాదానికి మరో పేరుగా ఖ్యాతి వహించిన స్థానికశాసనసభ్యులు శ్రీ రావి పాటి మహానంద గతంలో టోక్ పార్టీలో వుండి ఆ పిమ్మట సమితి అధ్యక్షపదవికోసం ఆ పార్టీనుండి బయటికి వచ్చాడు. తాను ఏపార్టీలోవుండననేహామీపై దర్శి సమితి అధ్యక్షుడుగా ఎన్నికై పిమ్మట కాంగ్రెసులో చేరాడు. ఎన్నికల్లో పోటీ చేయడానికి కాంగ్రెస్‌టిక్కెట్టు లభించక పోవడంతో తిరిగి పేటుపిరాయించి, తాను ఇండిపెండెంట్ అనేపేరుతో స్వతంత్రపార్టీ ఎన్నికల సమ్మతో పోటీచేసి ఎ. సి. మొదా వత్తాసుతో నెగ్గాడు. ఈయన ఈ జనరల్ ఎన్నికల్లో తన విజయంకోసం కృషి చేయమని సమితిలోని ఉపాధ్యాయులందరిపైనా ఒత్తిడితెచ్చాడు. జనరల్ ఎన్నికల్లో ఎవరికీ ఏని చేయకుండా తటస్థంగా వున్న 80 మంది ఉపాధ్యాయులపై ప్రస్తుతం కక్ష సాధింపు ధోరణితో వారిని జిల్లాలోనిమారుమూలప్రాంతాలైన నూబ్యాయ పేట, వెంకటగిరి, ఉదయగిరి బ్లాక్‌లకు బదిలీ చేశాడు.

తాను కాసన సభ్యుడుగా ఎన్నికై న ఏప్పుటి, ఎందాయతీ సమితి అధ్యక్ష పదవికి ఈ నెల 15 వ తేదీన రాజీనామా యిస్తూ హఠాత్తుగా ఈ బదిలీ ఉత్తర్వులను జారీ చేశాడు.

పంచాయతీరాజ్ నిబంధనలకు ఈ నంవత్సరం జనవరి 7వ తేదీనుండి అమలుజరిపిన కొత్తనవరణప్రకారం జిల్లావిద్యాశాఖాధికారి ఆనుమతిలేనిదే సమితి ఉపాధ్యాయు లెవరినీ ఆ జిల్లాలోని ఇతర బ్లాకులకు మార్చడానికి వీలుకాదు. కానీ శ్రీ మహానంద మాత్రం కక్ష సాధించాలనే ఉన్మాదంతో ఈ నిబంధనను ఖైతం ఉల్లంఘించి జిల్లా విద్యాశాఖాధికారి అనుమతి లేకుండానే ఈ ఆక్రమానికి పాల్పడ్డాడు.

ఈ విషయమై కొంతమంది ఉపాధ్యాయులు జిల్లా పరిషత్ కార్యదర్శికి పిటీషన్లు పెట్టుకొన్నప్పటికీ, ఈ బదిలీలను ఆపే విషయంలో ఇంకా ఎట్టి చర్యలు ఖైకొనలేదని తెలుస్తున్నది.

తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి ఖండన

జిల్లా విద్యాధికారి, జిల్లా పరిషత్ కార్యదర్శి వెంటనే ఉద్యోగం కలిగించుకొని ఈ ఆక్రమ బదిలీలను ఆటంక ద్వారా పేదలైన ప్రాదమికోపాధ్యాయులను బదిలిగా ఆక్రమాలను ఆరికట్టాలని డిమాండ్ చేస్తూ తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ యం. శంభారెడ్డి సోకా ప్రకటన జారీచేశారు. ఎన్నికలలో ఉద్యోగులు తనకు ప్రచారం చేయలేదనే కారణంతో ఈనిధంగా ఉపాధ్యాయులపై కక్ష సాధించడం ఆక్రమమనీ, ఈ ఆక్రమాన్ని తక్షణమే అరికట్టకపోతే పంచాయితీ రాజ్ వ్యవస్థకే కళంకమని ఆయన హెచ్చరించారు.

మద్రాసులోని. గ్రే సెకండ్ ఫ్లోర్ పీస్, మద్రాసు-1.

పితృప్రమ డీలర్లు

* ఇంజనీరింగ్ సేల్స్ & సర్వీస్ కార్పొరేషన్ దుర్గా భవన్ (అప్‌స్టెయిర్స్) ఆర్. ఏ. రోడ్. నికింద్రాబాద్.
* నెల్లి కృష్ణమూర్తి ప్రకాష్ బజార్ కం: విజయవాడ. (ఆం.ప్ర.)
* మునగ సింగారయ్య శ్రేష్ఠి సన్స్, పి. బి. నెం. 24, మై ఏ స్ట్రీట్, కడప. (ఆం.ప్ర.)
* పుల్లపత్తి హార్డ్‌వేర్ స్టోర్స్, మెయిన్‌రోడ్, కాకినాడ,
* నికింద్రాబాద్ ఆగ్రికల్చరల్ మెషినరీ ఏజన్సీస్. 170, రాష్ట్రపతిరోడ్, నికింద్రాబాద్. (ఆం.ప్ర)
* మూర్తి బ్రదర్స్ ఇంజనీరింగ్ కార్పొరేషన్, మెయిన్‌రోడ్, విజయవాడ-2
* నెల్లి కృష్ణమూర్తి ప్రకాష్, క్లాత్ బజార్, గుంటూరు.

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ఎడిటర్, ప్రింటర్, అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు. ప్రకాశన సంపాదకులు: ఏటుకూరు బలరామమూర్తి. ముద్రణ: స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ-4